

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :13 సంచిక: 5 హైదరాబాద్ 2013 ఆగష్టు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ. 100/-**

# ఆంధ్రుల అతిథి గృహం
# జలనిధి

మెహెరాబాద్‌లో ఆంధ్రుల అతిథి గృహం నిర్మించుకుని నాలుగు సంవత్సరాలు పైబడింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా స్థిరంగా నిలదొక్కుకుని నేడెందరికో ముఖ్యంగా వయోవృద్ధులకు విశేష సేవలందిస్తోంది. ఈనాడు అతిథి గృహానికి ప్రధానంగా రెండు విషయాలలో సోదర బాబా ప్రేమికుల నుండి సహాయం అర్థిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ వై.యస్.రావు ఒక ప్రకటనలో కోరారు.

**1. అతిథి గృహంలో స్వచ్ఛందంగా సహకరించేందుకు సహాయకులు**

**2. మంచినీటి కొరత తీర్చడానికై 'జలనిధి' కోసం ఆర్థిక సహాయం.**

అతిథి గృహంలో స్వచ్ఛందంగా ఏడాదిలో కనీసం నెల రోజులు పనిచేయడానికి ఇష్టపడేవారికి అర్హులైనవారికి తగినరీతిలో పారితోషికం కూడా అందించాలని భావిస్తున్నట్లు శ్రీ రావు తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ వై.యస్.రావు ఫోన్ - **9011751910** సంప్రదించగలరు.

# ఎర్రని చిరునామాలు
## వివరణ

మెహెర్‌బాబా సంచికలను పోస్టుచేయడానికై ఉపయోగించే కవర్లు నీలం, ఎరుపు రంగులతో ప్రచురించడమైనది. **ఈ కవర్లుపై అతికించిన అడ్రస్ స్లిప్ మాత్రం ఎరుపురంగులో వుండిన పత్రిక సభ్యత్వ బకాయిదారులని గమనించవల్సింది.**

వార్షిక సభ్యత్వం చెల్లించని సభ్యుల చిరునామాలను ఎర్రని రంగులో హెచ్చరికగా పంపుతున్నాం. దయచేసి ఈ విషయాన్ని గమనించి తక్షణమే వారి వార్షిక సభ్యత్వం చెల్లించి సహకరించవల్సింది. అలాగే, జీవితసభ్యత్వంలో రూ 500 మాత్రమే చెల్లించినవారు కూడా వారి బాకీ నగదు రూ 500 వెంటనే చెల్లించవలెనని మనవి.

## హెల్ప్‌లైన్

మెహెర్‌బాబా పత్రికను ప్రతి నెలా 25వ తేదీ లోగా మీకు అందడంలో ఆలస్యమైతే శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి, హైదరాబాద్ (98492-42284), లేదా శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ వార్షిక, జీవిత సభ్యత్వం సక్రమంగా చెల్లించి సహకరించవల్సింది.**

# బాబా సందేశం

## కోరికలు ప్రేమను హరిస్తుంది.

**Desires kill love**

– మెహెర్‌బాబా.

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...

| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. మనోనాశ్ దిశగా... | 6–9 |
| 3. గురు పౌర్ణమి | 10–11 |
| 4. నిస్వార్ధ సేవ | 12–17 |
| 5. మాయను ఎలా దాటాలి | 18–19 |
| 6. లార్డ్ మెహెర్ | 20–29 |
| 7. దివ్య శాసనం | 30–32 |
| 8. డాక్టర్ ఘనీతో మా జ్ఞాపకాలు | 33–36 |
| 9. మా మాటలు | 37 |
| 10. ప్రార్ధనలు | |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# గుంటూరు బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు

గుంటూరు బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు **2014 మార్చి 1,2 తేదీలలో** మంగళగిరి రోడ్డులో గల అవతార్ మెహెర్‌బాబా మందిరంలో భారీఎత్తున ఏర్పాటుచేసినట్లు బాబా ప్రేమికులు శ్రీ కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రత్యేక కార్యక్రమం

**2013 సెప్టెంబరు 1, ఆదివారం, సాయంత్రం 6.30 నుండి 8.30 వరకూ**

**స్వర్ణోత్సవాలలో భాగంగా 2013 సెప్టెంబరు 1,** ఆదివారం, సాయంత్రం 6.30 నుండి 8.30 వరకూ గుంటూరులోని బృందావన్‌గార్డెన్స్‌లో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణం - కళావేదికలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశామని బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ కనకయ్య కోరారు.

# రాజాం సెంటర్ వార్షికోత్సవం

రాజాం సెంటర్ వార్షికోత్సవం సెప్టెంబరు 15, 2013 ఆదివారం ఉదయం నుండి ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ పి.వి. రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులందరూ తప్పక వీలుచూసుకుని హాజరుకావాలని ఆయన కోరారు.

# శ్రీకాకుళం సెంటర్ 52వ వార్షికోత్సవం

శ్రీకాకుళం సెంటర్ 52వ వార్షికోత్సవం ఆగస్టు 18, 2013 ఆదివారం ఉదయం నుండి ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ పి. రంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులందరూ తప్పక వీలుచూసుకుని హాజరుకావాలని ఆయన కోరారు.

# నిజామాబాద్ బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు

నిజామాబాద్ బాబా సెంటర్ 50వ వార్షికోత్సవం 2013 నవంబరు 9,10 రెండవ శనివారం, ఆదివారంలలో ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ ఏ. జనార్ధనరావు (09908785774) ఒక ప్రకటనలో తెలిపారు.

బాబా ప్రేమికులందరూ వీలుచూసుకుని తప్పక హాజరుకావాలని, విచ్చేసే వారి వివరాలు సెప్టెంబరు 30లోగా తెలియజేయాల్సిందిగా ఆయన కోరారు.

సంపాదకీయం

# స్వాతంత్ర్యం



ఇటీవల కాలంలో సేవాభావానికి, **నిస్వార్థ సేవకు** చాలామంది అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.
**"సేవా ధర్మంలో ప్రావీణ్యత"** గురించి పలువురు విస్తృతంగా చర్చిస్తున్నారు.
"నిస్వార్థంగా సేవ చేద్దామనే వారిని నిరుత్సాహపరచడం
కాదు కానీ, మానవులకు ఎవరికి ఏ మేర సహాయం అందించాలనేది సర్వజ్ఞాని అయిన అవతారునికి మాత్రమే అవగతమౌతుంది. సామాన్య మానవులకు ఏమాత్రం అర్థం కాదని బాబా స్పష్టం చేశారు.
**కర్మయోగిలా** నిస్వార్థంగా ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా ఎలాంటి సేవాకార్యక్రమం చేపట్టినా ఆధ్యాత్మిక లబ్ది తప్పక లభిస్తుందని బాబా భరోసా ఇచ్చారు.
**కామం, క్రోధం, ఈర్ష్య, ద్వేషం, స్వార్థం.. ఇవన్నీ మానవులకి జన్మజన్మాంతరాలుగా వారసత్వంగా వచ్చే ఆస్తులని బాబా వర్ణించారు.**
**ఇవన్నీ ఒక పెద్ద బండరాయి తనంతట తాను ముందుకు కదలడానికి ప్రయత్నించినట్లని బాబా అన్నారు.**
**బాబా ఇంకా ఇలా అన్నారు.**
**మానవులలో 'నేను'** అనే భావం తొలగిపోవాలి.
అప్పటిదాకా సంస్కారాల నిర్మూలన సాధ్యంకాదు.
కర్మయోగం, ధ్యాన యోగం, రాజ యోగం, భక్తి యోగం ఇలా నాలుగు రకాల యోగాల ద్వారా **'నేను'** అనే భావాన్ని తొలగించి, సంస్కారాలు నిర్మూలించుకుని మానవజీవిత లక్ష్యమైన భగవద్దర్శనం పొందొవచ్చు.
ఐతే, అవతారునికి సంపూర్ణ విధేయునిగా ఉండటమే అన్నింటికన్నా సులువైనది.
అవతారునికి సంపూర్ణంగా అంకితమయితే ఆతనికిక మంచి-చెడు సంస్కారాలనే బంధనాలే ఉండవు.
అవతారునికి సంపూర్ణ విధేయతతో **'నేను'** నశిస్తుంది.
తద్వారా, బంధవిముక్తులవుతారు.
సంపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తుంది.
**ఇది బాబావారి ఉవాచ.**

ప్రత్యేక వ్యాసం

# ఖోజాగూడా
# మెహెరుడి మనోనాశ్


ఖోజాగూడా గుహ

అవతార్ మెహెర్‌బాబా హైదరాబాద్‌లోని ఖోజాగూడా ప్రాంతంలో 1951 అక్టోబరు 15 నుండి 24 దాకా నవజీవనంలో భాగంగా **ఏకాంతవాసం – మనోనాశ్** కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా హైదరాబాద్ మెహెర్‌బాబా సెంటర్‌వారు ఇక్కడ అక్టోబరు నెలలో అవతారుడు జరిపిన మనోనాశ్ వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుతారు.

ఈ సందర్భంగా ఖోజాగూడా – మనోనాశ్ కార్యక్రమ విశేషాలపై సమగ్రంగానూ, సంక్షిప్త సమాచారం మెహెర్‌బాబా పత్రిక పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికగా ప్రచురిస్తున్నాం.

కాగా. తగిన సమాచారాన్ని గత ఏడాది ఖోజాగూడా వార్షికోత్సవంలో శ్రీ నోరి సూర్యనారాయణ  మాకందజేశారు. ఇంగ్లీషులో వున్న ఆ సమాచారాన్ని తనదైన శైలిలో పాఠకులందరికీ అనువుగా శ్రీ మల్లాది రామారావు అనువదించి పంపారు.

వ్యాస విస్తీర్ణత వల్ల ఈ శీర్షిక వచ్చే నెల సంచికలోనూ కొనసాగుతుంది.

మీ అమూల్య అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం.

ఇకపై చదవండి!!

* * *

1949 అక్టోబరు 16న నవజీవనం ప్రారంభించిన అవతార్ మెహెర్‌బాబా
1951 మే నెలలో మనోనాశ్ దిశగా కదిలారు.

నిరాశ, నిష్పృహ, నిస్సహాయతలకి మారుపేరు నవజీవనం.
అప్పటికి బాబావారికి అయిదు పదులు నిండి అయిదేళ్ళు అయ్యింది.
నలుగురు స్త్రీమండలి, 16 గురు పురుష మండలిని తమవెంట రానిచ్చారు.
ఈ అదృష్టవంతులు ఎవరో తెలుసా?
మెహెరా, మణి, గోహెర్, మెహెరూ, పెద్ద ఆదీ, పెండూ, ఘనీ, గుస్తాద్, బైదుల్, విష్ణు, సదాశివ పటేల్, నీలూ, అన్నా జక్కాల్, కాకాబారియా, అలోబా, మురళీ కాలే, ఏరుచ్, డాన్‌కిన్, బాబాదాస్, దౌలత్‌సింగ్ కూడా వీళ్ళతో కలిశాడు.
వీరంతా దేశాటన చేస్తూ, 1951 మే నెల 27వ తేదీన హైదరాబాద్ వచ్చారు.
జూబ్లీ కొండపై పెద్ద బంగళాలో బస.
ఆ ఇంటి పేరు కోహినూరు.
పేరుకు తగ్గట్టుగా అది కోహినూరే.
ఆరు పెద్ద పడక గదులు, ఓ పెద్ద హాలు, కనువిందు చేసే పూలతోట, ఇంటి ముందు పెద్ద పచ్చిక బయలు ఉంది.
మేడపైకి వెళ్ళి బాల్కనీలో నిలబడితే ఓ కొలను కన్పిస్తుంది.
అక్కడి నుంచి వచ్చే చల్లని గాలులు అలసిన శరీరానికి జోల పాటపాడతాయి.
మనస్సుని తేలికపరుస్తాయి.
మరి బాబావారు ఆ ఇంటిలో ఎంతో హాయిగా వున్నారనుకుంటున్నారా?
అలా అనుకొంటే పొరపాటు సుమా!
ఆరు గదుల్లోనూ ఏ గదీ నచ్చలేదు.
ఏదో చప్పుడు వినిపిస్తోంది. చిరాకు పుట్టిస్తోంది అన్నారు.
అన్ని గదుల్లోనూ పడుకొని చూశారు.
అన్నింటిలోనూ ఇదే అనుభవం. ఎక్కడి నుంచి వస్తోందీ చప్పుడు?
బహుశా ఇంటిపైన వున్న నీళ్ళ ట్యాంకీ వల్ల వస్తోందేమోననుకొన్నారు స్త్రీమండలి.
ఏది ఏమయితేనేం, అంతటికీ, అన్నింటికీ ఆవల వుంటూనే, అన్నింటా, అంతటా ఏక కాలంలో వుండే పరంధాముడు మేడపైన గది వద్దని
క్రింది గదిలోనే వుండాలని నిశ్చయించారు.
ఇంతకీ మెహెర్ ప్రభువులు హైదరాబాద్‌కి ఎందుకు వచ్చారు?
ఎందుకు వచ్చారంటే మనోనాశ్‌కి శ్రీకారం చుట్టటానికి వచ్చారు.
పేష్వాల నగరం పూణేలో పుట్టి, మెహెరాబాద్ – మెహెరాజాద్‌లని
తమ కార్య క్షేత్రం చేసుకొన్న యుగావతారుడు హైదరాబాద్‌లో మనోనాశ్‌కి
నాందీ పలకటం, భాగ్యనగరవాసుల మహద్భాగ్యం నిస్సందేహంగా.
నవంబరు 7వ తేదీ వరకు తొలిదశ,

ఆ మర్నాటి నుంచి 1952 ఫిబ్రవరి 12 వరకు మలిదశ అని అన్నారు.
కానీ, అక్టోబరు 16 నుంచి నాలుగు నెలల్లో పూర్తి చేశారు.
అయితే ఈ నాలుగు నెలలూ మన భాగ్యనగరంలో లేరు.
30-40 రోజులు హైదరాబాద్‌లో గడిపి, కాలినడకన ఔరంగాబాద్ వెళ్ళారు.
అక్కడ ఓ నెల వున్నారు.
దగ్గర్లోనే వున్న ఖుల్దాబాద్‌లో ఇంకో నెలరోజులు పాటు మస్తులని కలిశారు.
ఇహ చివరి 30-40 రోజులు మెహెరాజాద్‌లో,
ఆ ప్రక్కనేవున్న ఏకాంతవాస పర్వతంపైన గడిపారు..
బాబావారి నవజీవనం - నీ కోసం, నా కోసం, మన అందరి కోసం అంటారు అపర వాల్మీకి భావూ కచ్చూరీ గారు.
అహంబ్రహ్మాస్మి స్థితి అందరి హక్కు.
కానీ ఆ ఎత్తుకి ఎదగాలీ అంటే మనోనాశ్ జరగాలి.
మరి మనోనాశ్ ఎలా జరగాలో తెలుసుకోవాలంటే
బాబావారి నవజీవనం దారి చూపిస్తుంది అని భావూ కల్చూరీ గారు,
**"మెహెర్‌బాబా - నవజీవనం"** అన్న తమ 700 పేజీల ఉద్గ్రంధానికి
ముందుమాటలో వ్రాశారు. నవజీవనానికి భక్తి కావాలి.
ఆటు పోటు లెన్నివచ్చినా చలించకూడదు.
నా భారం నీదేనయా అంటూ భగవంతుడిపై భారం వేయాలి.
గుడ్డిగా దేముడిని నమ్మాలి.
అలా చేస్తే, భక్తి, నమ్మకం సమపాళ్ళలో రంగరించగలిగితే,
నిర్లిప్తత, ఏదీ పట్టని నిరాసక్తత మీ సొంతం అవుతాయి.
మానసికంగా వైరాగ్యులు అవుతారు.
నవజీవనానికి ప్రతిరూపమే ఈ వైరాగ్యము అని తమ
ముందుమాటని భావూగారు ముగించారు.
ఇంకోమాట వ్రాశారు.

**నేనేదో అన్నాను కదా అని అది వేదవాక్కు అనుకోవద్దు.**
**ఏదో నాకు తెలిసింది చెప్పాను.**
**నా మాట ప్రామాణికం అనినని స్పష్టం చేశారు.**

ఈ నవజీవనం, ఈ వైరాగ్యం ఎవరో చెపితే,
ఇంకెవరో వింటే తెలిసేది కాదు, వచ్చేది కాదు.
ఎవరికివారే భాష్యం చెప్పుకోవాలి అని పేర్కొన్నారు.

ఈ బ్రతుకుతెరువుని బాబావారు ఆచరించిచూపించారని అన్నారు.
ఈమాట కాదనలేము. ఆ వివరాలలోకి వెళ్ళేముందు, మరోమాట చెప్పాలి.
అది అరేంజిమెంట్ వాలాలు గురించి.
ఇంగ్లీషులో అరేంజిమెంట్లు అంటే – ఏర్పాట్లు.
హిందుస్థాన్‌లో **వాలా** అంటే **మనిషి, వ్యక్తి.**
ఇలా ఇంగ్లీషు, హిందుస్థాన్‌నీల సమ్మిళితమై ఓ పంచపాండవులు
అరేంజిమెంట్ వాలాలు అయ్యారు.
నవజీవనంలో బాబావారు ఎక్కడికి వెడతామన్నా చకచకా ఏర్పాట్లు చేయడం,
ఎక్కడ, ఎప్పుడు బాబావారికి ఇబ్బంది కలగకుండా చూడటం,
అవసరమైతే డబ్బు సర్దుపాటు చేయడం,
ఈ అరేంజిమెంట్ వాలల పని.
సరోష్ ఇరానీ, మెహెర్జీ ఇరానీ, రమ్జూ అబ్దుల్లా, జాల్ కేరావాలా,
నారిమన్ దాదా ఛాన్జీ గార్లు ఈ ధర్మాని చక్కగా నిర్వర్తించి
నవజీవనం సాఫల్యానికి తోడ్పడ్డారు.
ఈ పంచపాండవుల్ని బాబావారు వాళ్ళకి పెట్టిన ముద్దు పేరునీ మరచిపోకండి.
ముమ్ముందు ఈ ముద్దుపేరు తరుచు వినిపిస్తుంది.
వంద రోజులపాటు ఏకాంతవాసం చేసిమరీ వచ్చారు బాబావారు భాగ్యనగరానికి.
హైదరాబాద్ అంటే తమకి ఎంతో ఇష్టం అన్నారు.
ఆధ్యాత్మికంగా ఈ నగరం భాగ్యనగరమేనని శెలవిచ్చారు.
ఈ అదృష్టం ఇప్పటిది కాదు.
ఎన్నో యుగాలుగా సంప్రాప్తించిందీ భాగ్యం అన్నారు.
అందుకే కామోసు ఇక్కడ ఎక్కడచూసినా మస్తులు దర్శనమిచ్చారు బాబా మండలికి.
బాబావారు మనోనాశ్ చేపట్టిన ఖోజాగూడ కొండ కూడా ఆషామాషీ ప్రాంతం కాదు.
ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టతవున్న జాగా అది. ఓ ప్రక్క దర్గా, మరో
ప్రక్క గుడి దర్శనమిస్తాయి. 14వ శతాబ్దంలో నివసించిన
హజరత్ బాబా ఫక్రుద్దీన్ సమాధి ఆ దర్గా.
ఇప్పటికీ ఎందరో ముస్లిమ్‌లు దర్గాని
రోజూ దర్శించి తరిస్తుంటారు.
దర్గాకి నాలుగు ప్రక్కలా ప్రహరీ వుంది
కానీ పైన గోపురం లేదు. ఐనా ఎండా, వానలకి చెక్కు చెదరలేదు.

**(మిగిలిన భాగం వచ్చే సంచికలో.. ...)**

## కోఠి బాబా సెంటర్ 40వ వార్షికోత్సవం

# గురు పౌర్ణమి




అవతార్ మెహెర్‌బాబా కోఠి హైదరాబాద్ సెంటర్ 40వ వార్షికోత్సవం, అలాగే గురు పౌర్ణమి వేడుకలు జూలై 22న ఘనంగా జరిగాయి. ఆ రోజు సాయంత్రం 4 నుండి 6 వరకు నామ సంకీర్తన, 6 నుండి 8 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. నాలుగైదు సంవత్సరాల లోపు గల చిన్నారి పిల్లలు మెహెరీశా, మెహెర్ సంరక్ష, మెహెరాంశు రేణుశ్రీ, ప్రేమ్, అపరాజిత, శంతన వర్మ, మెహెర్ ఐశ్వర్యలు **"పాటలోనే బాబా మాటలు నేర్చుకోవాలి"** అని అవతారుని ప్రవచనం **సప్త వాస్తవాలుపై** స్వాగత గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం 10 మంది మహిళలు అవతారుని సందేశాలపై చక్కని భజన కీర్తనలు ఆలాపించారు. కుమారి మెహెర్‌శ్రీ **"సంతోషం"** అంశంపై చేసిన సంక్షిప్త ప్రసంగం అందర్నీ ఆలోచింపచేశింది. కుమారి మెహెర్ నిధి భరతనాట్యం చేసింది. బాబా ప్రేమికులు శ్రీ పి.యస్.కె. శర్మ స్వీయ రచనలో **"లవ్వేరియా"** అనే నాటిక ప్రదర్శించారు. ఈ నాటకాన్ని ఒక కాల్పనిక నాటిక (ఫిక్షన్) గా పేర్కొన్నప్పటికీ కొన్ని సంభాషణలు అప్రస్తుతంగా విలువైన సమయాన్ని వృధాపరిచేవిగా వున్నాయి. శ్రీయుతులు పి.యస్.కె. శర్మ, రమణ, శ్రీనివాస్, రామాంజనేయులు, హరి, రామచంద్ర, శ్రీమతి క్రిష్ణవేణి, శ్రీమతి గౌరి, మెహెర్‌బాబాగా

నోరి మెహెర్ ప్రసన్న భిన్న పాత్రలు పోషించారు. ఆ రోజున హోరున వాన కురుస్తున్నప్పటికీ బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.గోపి బృందం, శ్రీమతి పద్మావతి, కుమారి, పండుగ రమణ భజన కీర్తనలతో గురుపూర్ణిమ కార్యక్రమం భక్తిరసపూర్వకంగా ముగిసింది. చివరిగా పవిత్రమైన గురు పూర్ణిమ రోజున ఒక చక్కని సత్సంగ్ కార్యక్రమానికి హాజరయ్యామని బాబా ప్రేమికులు తృప్తి చెందారు. శ్రీమతి నోరి స్వర్ణ పలు కార్యక్రమాలను రూపొందించగా, శ్రీ బి. రామక్రిష్ణయ్య తమదైన శైలిలో చక్కగా నిర్వహించారు.

# వివాహము

శ్రీమతి శ్రీ వేలూరి రామకృష్ణ శాస్త్రి **(వి.ఆర్.కె.శాస్త్రి)** గారి కుమార్తె చి॥ల॥సౌ॥ **రమ్య సుధ** వివాహము చి॥ **రమాకాంత్‌తో** 10.08.2013న శనివారము రాత్రి గం.12.33 ని.లకు నోమా కళ్యాణ వేదిక సికింద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి బాబా ప్రేమికులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీమతి పి. సుగుణ, శ్రీ బాలరామయ్య గార్ల కుమారుడు చి॥ రవితేజ వివాహము చి॥ల॥సౌ॥ లక్ష్మీ ప్రజ్ఞతో 11.08.2013 ఆదివారము ఉదయం గం.9.26 ని.లకు జైన్ సేవా సంఘ్, ఈడెన్ బాఘ్, రామకోఠి, హైదరాబాద్ నందు జరుగుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

# కళంకారీ డోర్ కర్టన్‌లు

అవతారుని చిన్ముద్రతో అందమైన కళంకారీ పనితనంతో డోర్‌కర్టెన్‌లు తయ్యారుచేసినట్లు బాబా ప్రేమికురాలు శ్రీమతి లక్ష్మి, మచిలీపట్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క కర్టెన్ ఖరీదు రూ. 175. మరిన్ని వివరాలకు శ్రీమతి లక్ష్మి, 092470 29639 సంప్రదించగలరు.

# మెహెరాబాద్‌లో ప్రత్యేక శతాబ్ధి ఉత్సవాలు

మేర్వాన్‌గా హజ్రత్ బాబాజాన్‌ను తొలిసారిగా **1913 మే** దర్శించుకున్నారు. ఆ తర్వాత **1914 జనవరిలో** హజ్రత్ బాబాజాన్ మేర్వాన్ నుదుట చుంబించింది. ఈ సందర్భంగా మెహెరాబాద్‌లో ఒక ప్రత్యేక శతాబ్ధి ఉత్సవ వేడుకలు ఈ ఏడాది నవంబరు, డిశంబరులలో ఏర్పాటుచేయాలని ప్రయత్నిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ గోకర్ణం శ్రీవాత్సవ ఒక ప్రకటనలో తెలిపారు.

# నిస్వార్థ సేవ

**(శ్రీమతి యం. శారద, సికింద్రాబాద్)**

నిస్వార్థ సేవ గురించి మెహెర్‌బాబా తన ప్రవచనాలలో ఎంతో వివరంగా చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతి నిత్యం ఏదో ఒక రీతిన వారివారి పరిధుల్లో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వృద్ధాశ్రమాలకు వెళ్ళి అక్కడున్న వృద్ధులకు వారికి తోచిన రీతిలో సహాయం అందిస్తున్నారు. కారులో పోతూ కారు అద్దంపై కొట్టి బిక్షం అడిగేవారికి తమ వంతుగా జేబులోనుంచి కొంత పైకం అందించేవారున్నారు. చలికాలంలో రోడ్డుపై పడుకునేవారికి కంబళ్ళు, ఎండాకాలంలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇలా ఎవరికి తోచిన రీతిలో వారి వారి శక్త్యానుసారం నిస్వార్థంగా అనేక సేవలు అందజేసేవారు నేటి సమాజంలో అనేకమంది వున్నారు. ఈ సేవా కార్యక్రమాలను కొందరు వ్యక్తిగతంగాను మరికొందరు సామూహికంగా నిర్వహిస్తున్నారు. ఇదిగో ఈ సహాయ సేవా కార్యక్రమాలు చేస్తున్నవారిని, వారు చేసే సహాయసంపత్తుల గురించి మెహెర్‌బాబా తన ప్రవచనాలలో ఏమని చెప్పారో సావధానంగా పరిశీలించండి. ప్రతిస్పందించండి.

## కర్మయోగి

**మెహెర్‌బాబా నిస్వార్థసేవ గురించి వివరిస్తూ ఇలా అన్నారు.**
కర్మ యోగి స్వార్థంతో ఏ పనీ చెయ్యడు.
తాను చేసే సేవ ద్వారా ఎలాంటి ప్రతిఫలాపేక్ష ఆశించడు.
కర్మ యోగి తన జీవితాన్ని నిస్వార్థసేవతో గడుపుతాడు.
అతడు ఎవరి నుండీ ఏమీ ఆశించని జీవనం గడుపుతాడన్నారు.
**ఇంతకీ కర్మయోగి అంటే ఎవరు?**
ఏ విషయాన్ని తీవ్రంగా ఆలోచించి, చింతించనివాడు,
ఏమి జరిగినా ఎలా జరిగినా చలించనివాడు **కర్మయోగి** అని ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు నిర్వచనంగా చెప్తారు.
ఐతే, నిస్వార్థసేవను ఒక ఆధ్యాత్మిక అవగాహనతో చేయాల్సిన అవసరం వుందన్నారు మెహెర్‌బాబా. లేదంటే అది ఎన్నో క్రొత్త సమస్యలను తెచ్చిపెడుతుందన్నారు.
అదెలాగంటారా?
మన సమాజంలో ఎందరో మంచివాళ్ళు,
దయార్ద్ర హృదయులు పలు సామాజిక సంస్థల ద్వారా
అనేక మంది ప్రజలకు ఉపయోగపడే రీతిలో

ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఐతే, ఆ కార్యక్రమాలు
ఎలా జరుగుతున్నాయి? వాటి ఫలితాలు ఎలా వున్నాయని ప్రశ్నించుకుంటే,
ఈ మంచి మనస్సు గల పెద్దలు ఒక సమస్యను పరిష్కారించాలని
సేవా కార్యక్రమాలు చేపడితే, వారు ఊహించని రీతిలో మరో
పది క్రొత్త సమస్యలు తలెత్తుతున్నాయని మెహెర్‌బాబా అన్నారు.
ఈ మాదిరిగా, సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానవులు వారికి
తెలియకుండానే ఒక సమస్యను పరిష్కరించబోయి పలు ఇతర సమస్యల
సృష్టికి ఆద్యులవుతున్నారని మెహెర్‌బాబా అన్నారు.
ఈ విషయాన్నే బాబా ఒక చిన్న ఉదాహరణతో ఇలా చెప్పారు.

## చీమలు

కొన్ని చీమలు ఒక వ్యక్తి పైకి పాకాయనుకోండి.
అందులో ఒక చీమ అతడిని కుట్టింది.
వెంటనే ఆ మనిషి ఏం చేస్తాడు?
హత్తెరి! నన్నే కుడతావా అని ఆ కుట్టిన చీమని క్షణంలోనే చంపేస్తాడు.
అంతేకాదు, తనకు తెలియకుండానే ఆ కుట్టిన చీమతో పాటు వున్న
మరికొన్ని చీమలపై కూడా తన ప్రతాపం ప్రదర్శిస్తాడు.
వాటిలో తనని కుట్టిన చీమతోపాటు మరికొన్ని చీమల్ని కూడా చంపేస్తాడు.
నిజానికి ఆ ఇతర చీమలు ఆతడిని ఏమీ చేయలేదు.
ఐనప్పటికీ, ఆ వ్యక్తి అయాచితంగా ఒక చీమకు బదులు
మరికొన్నింటిని కూడా చంపేస్తాడు.
ఇది మనందరికీ తెలుసు. అదే విధంగా ప్రజా సేవ చేస్తున్నామని భావించే చాలామంది
ఇలాంటి చిక్కుల్లోనే ఇరుక్కునే అవకాశం ఎంతో వుంది.
వారు నిస్వార్థంగానే అనేక సేవలు చేస్తుండొచ్చు.
కానీ నిస్వార్థసేవ ఎలా ఉంటుందనే ఆలోచన, అవగాహన లేని కారణంగా
వారు మరికొన్ని క్రొత్త సమస్యలను కొని తెచ్చుకుంటారని బాబా అన్నారు.
జీవితం పట్ల సంపూర్ణ అవగాహన ఉన్నట్లయితే,
నిస్వార్థ సేవలందించేవారికి ఎలాంటి క్రొత్త సమస్యలు తలెత్తవు.
వారికి ఎలాంటి అవగాహన లేకపోవడమే పలు సమస్యలు తలెత్తడానికి
ప్రధాన కారణం అని మెహెర్‌బాబా అన్నారు.
ఐతే, తన పరిధిలోకి వచ్చేవారు జీవితం పట్ల సరైన అవగాహన పెంపొందించుకుని,
ఎలాంటి ఇతర సమస్యలను సృష్టించని సేవలను అలవరచుకోవాలన్నారు మెహెర్‌బాబా.

## ఆధ్యాత్మిక అవగాహన

నిస్వార్థంగా ఎలాంటి సేవా కార్యక్రమం చేపట్టినా,
ఆయా వ్యక్తులకు ఆధ్యాత్మిక లాభం తప్పక లభిస్తుందని మెహెర్‌బాబా స్పష్టం చేశారు.
కర్మయోగి మాదిరి ఎలాంటి ప్రతిఫలాపేక్ష ఆశించకున్నా కూడా,
నిస్వార్థసేవకు పూనుకోవడం ద్వారా ఎంతో కొంత ఆధ్యాత్మిక ప్రయోజనం వుంటుంది.
ఐతే, ఈ సేవ ద్వారా కొంతమంది ఇతర సమస్యలు కలగకుండా మాత్రం నివారించ
లేరు. అందుకోసమే ఈ సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక అవగాహనతో
చేపట్టాలని బాబా హితవు పలికారు.
ఈ సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక అవగాహనతో చేపడితే వాటి వలన
కలిగే ప్రయోజనాలు విశ్వవ్యాపకంగా వుంటాయని బాబా అన్నారు.
ఆధ్యాత్మిక అవగాహనతో నిస్వార్థ సేవ చేపట్టిన వ్యక్తికి,
అతనికి వ్యక్తిగతంగానే కాకుండా, ఆ సేవాకార్యక్రమంతో సంబంధమున్న
అందరికీ కూడా భౌతిక, ఆధ్యాత్మిక ప్రయోజనం ఉంటుందన్నారు బాబా.
అలాగే, ఆధ్యాత్మిక అవగాహనతో చేసే సేవా కార్యక్రమాలు
యావత్తు సమాజానికి గొప్ప వరమౌతాయని బాబా అన్నారు.

## నిస్వార్థసేవ కీడు కావచ్చు

సమాజ హిత కార్యక్రమాలు తామెన్నో నిస్వార్థంగా చేస్తున్నామని చాలామంది
భావిస్తారు. కానీ అవి అవతారుని దృష్టిలో నిస్వార్థసేవ కానే కాదు కదా –
సమాజంలో ఎందరికో కీడు చేస్తున్నట్లు పరిగణించాలని బాబా అన్నారు.

**అదెలాగో బాబా ఇలా వివరించారు**

ఆకలిగా వున్న ఒక వ్యక్తికి అన్నం పెడుతున్నామనుకుంటారు.
ఐతే, ఆకలిగా వుందని అన్నం పెట్టమని అడిగినా,
వాని ఆరోగ్య కారణాలరీత్యా వానికి అన్నం పెట్టకపోవడమే మేలు కావచ్చు!!
అలాగే, కొందరు ఆకలి దప్పికల కోసం బిక్షం అడుగుతుంటారు.
ఇలా బిక్షం అడుక్కోవడం ద్వారా ఎన్నో అవాంఛనీయ సంస్కారాలు సంక్రమిస్తాయి.
మరి అలాంటి వ్యక్తికి మీరు బిక్షం వేయడం ద్వారా ఆతనికి అదనంగా
మరిన్ని సంస్కారాలను పెంచడమే అవుతుంది!!
అతనికి మీరందించిన సేవలు వల్ల ఆతను మీకు ఋణపడాలని మీరు ఆశించరు.
ఐనాకూడా సరైన అవగాహన లేకుండా చేసిన దానం వల్ల అదే జరుగుతుంది.
ఆహారం విషయంలో ప్రస్తావించిన ఈ ఉదాహరణలు,
ఇతర వితరణలకు కూడా విస్తరిస్తాయని బాబా స్పష్టం చేశారు.

బాహ్యంగా ఇదంతా ఒక గొప్ప సేవా కార్యక్రమంగా కనిపిస్తుంది.
కానీ ఆధ్యాత్మిక అవగాహన, జ్ఞాన దృష్టితో చూస్తే
ఇది సేవా కార్యక్రమం మాత్రమే కాదు,
కావాలని అపకారం తలపెట్టినట్లౌతుందని బాబా హెచ్చరించారు.
ఆరోగ్యంగా ఉండేవానికి ఎలాంటి ఆహారం ఇచ్చినా ఫరవాలేదు.
ఆ ఆహారం వల్ల దేహధారుడ్యం పెరుగుతుంది.
ఐతే, అదే ఆహారం ఒక రోగికి విషతుల్యం అవుతుంది.
అంటే ఒకరికి మేలు కలిగించేది మరొకనికి హాని కావచ్చు.
అందుకే మీరు చేపట్టే సేవా కార్యక్రమాలకు
ఆధ్యాత్మిక అవగాహన తోడు కావాలని బాబా పలుమార్లు హెచ్చరించారు.
ఇన్ని హెచ్చరికలు చేస్తూ, చివరాఖరున మెహెర్‌బాబా ఏమన్నారో
గమనించండి!!

## ఆధ్యాత్మిక లబ్ధి

పైన చెప్పిన విషయాలన్నీ పలు సేవా కార్యక్రమాలు చేపట్టేవారిని జాగ్రత్తగా
ఉండేలా హెచ్చరించడానికే కానీ, నిరుత్సాహపరచడానికి ఏమాత్రం కాదని
మెహెర్‌బాబా అన్నారు.
ఎవరికి ఏ మేర సహాయం అందించాలనేది సర్వజ్ఞాని అయిన అవతారునికి
మాత్రమే తెలుస్తుంది. సామాన్య మానవులకు ఏమాత్రం అర్థం కాదు.
అంతమాత్రాన తాము చేసే సేవా కార్యక్రమాల వల్ల
ఇతరులకు కీడు జరగవచ్చుననే భయంతో,
వారు చేపట్టే కార్యక్రమాలు ఏమాత్రం ఆపేయవద్దని బాబా అన్నారు.
అంతేకాదు, నిస్వార్థంగా ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా
ఎలాంటి సేవాకార్యక్రమం చేపట్టినా
తప్పక తగిన ఆధ్యాత్మిక లబ్ధి లభిస్తుందని బాబా భరోసా ఇచ్చారు.

## జీవిత గమ్యం

ముందుగా సేవా కార్యక్రమాలు చేపట్టేవారికి ఆధ్యాత్మిక అవగాహన చాలా అవసరం. ఐతే ఆధ్యాత్మిక అవగాహన లేకున్నా స్వార్థపూరితంగా, స్వలాభాపేక్షతో సేవా కార్యక్రమాలు చేపడితే ఆయా వ్యక్తులకు మరింత హాని ఉంటుందని బాబా హెచ్చరించారు. నీవు అందించే సహాయం ద్వారా ఆవతలి వ్యక్తి నిన్ను జీవితాంతం మరచిపోకుండా చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకోవాలని ఆశించడం, లేదా తరచు తానేదో గొప్ప సేవ బీద

భిక్కలకు చేస్తున్నానని గర్వపడుతుండటం ఆధ్యాత్మికంగా అనేక సంస్కార బంధనాలను ఏర్పరుచుకోవడమౌతుందని బాబా అన్నారు. ఈ విషయంలో సహాయం చేసినవాడు, అందుకున్నవారు ఇద్దరికీ ఆధ్యాత్మికంగా నష్టం కల్గుతుందని బాబా అన్నారు. మెహెర్‌బాబా రాసిన ' భగవద్వచనం - గాడ్ స్పీక్స్ ' గ్రంథంలో మంచి సంస్కారాలను బంగారు సంకెళ్ళతోను, చెడు సంస్కారాలను ఇనుప సంకెళ్లతో పోల్చారు.

ఆధ్యాత్మిక ప్రగతికి మంచి-చెడు సంస్కారాలు రెండూ కూడా ప్రతిబంధకమేనన్నారు. కాబట్టి సేవా కార్యక్రమాలు చేసేవారు కేవలం నిమిత్తమాత్రులుగా ఉండమని బాబా హితవు చెప్పారు. నేను అతనికి సేవ చేస్తున్నాను, మంచి చేస్తున్నాను అనే అహంకారాన్ని పెంచుకోవద్దన్నారు.

అతనికి సేవ చేసేందుకు నాకతను ఒక చక్కని అవకాశం ఇచ్చాడని మాత్రం భావించమన్నారు సేవా పరాయణుల్ని. ఈ ఆలోచనలు ద్వారా క్రమంగా నిర్లిప్తత, వైరాగ్యం అలవాటవుతుంది. తద్వారా కర్మల వల్ల ఏర్పడే బంధనాల నుంచి విముక్తులవుతారు. ఇలాంటి భావనలతో చేసే నిస్వార్థసేవ సాధకుడిని తమ జీవిత గమ్యమైన భగవదైక్యానికి చేరువ చేస్తుందని బాబా అన్నారు.

## నిజమైన సేవ

భగవదైక్యం పొందిన తరువాతనే నిజమైన సేవ సాధ్యమౌతుంది. అంటే సద్గురువులు, అవతార పురుషుడు మాత్రమే నిజమైన సేవను చేయగలరు.

మామూలు వ్యక్తి చేసే సేవకు, సద్గురువులు ఆధ్యాత్మిక అవగాహనతో చేసే సేవకు ఏమాత్రం పోలికే లేదు ఇది గమనించాలి.

## సద్గురువు ఆజ్ఞానుసారం సేవాకార్యక్రమాలు

అవతారుడు, లేదా సద్గురువుల సూచనల మేరకు సేవాభావం గల
ఆధ్యాత్మిక జిజ్ఞాసువులందరూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం
ఉభయతారకం.
సద్గురువు అనంత జ్ఞాని.
ఆయన తన కార్యక్రమాలను యావత్తు విశ్వ మానవాళి శ్రేయస్సు
కోసం నిర్వహిస్తుంటాడు.
సద్గురువు ఆజ్ఞానుసారం, ఆయన అడుగుజాడలలో
పలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం ముదావహం.
తద్వారా సద్గురువు యొక్క విశ్వ కార్యక్రమంలో పాలుపంచుకోవడమే అవుతుంది.
సద్గురువు యొక్క అపార జ్ఞానం,
సాధకులు నిర్వర్తించే సేవలకు అండగా వుంటుంది.

దీనివల్ల సాధకుల ఆధ్యాత్మిక వికాసం కలుగుతుంది.
అలాగే సామాజిక వికాసం పొందడానికి కూడా చక్కని అవకాశం లభిస్తుంది.
సద్గురువు స్వయంగా అందజేసే సేవలతో పోల్చితే,
ఆయన ఆజ్ఞానుసారం నిర్వర్తించే నిస్వార్థసేవా కార్యక్రమాలు
అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

## భగవదనుభూతి సాధ్యం కష్టం

బాబా ఏమంటారంటే... పలువురు సాధకులు, సంఘ సంస్కర్తలు, రాజకీయ నాయకులు
ఇలా వీరందరూ సమాజ ఉన్నతికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతారు.
ఈ సేవా కార్యక్రమాలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంటుంది.
పేదవారి కష్టాలను దూరం చేయాలని, నిరక్షరాస్యత నిర్మూలించాలని,
సమగ్ర సమాజాభివృద్ధి జరపాలని ఇలా పలు రకాల
నిస్వార్థసేవా కార్యక్రమాలు వీరు చేపడతారు.
ఈ కార్యక్రమాల ద్వారా వీరు నిర్దిష్ఠ ఫలితాలను ఆశిస్తారు.
ఐతే ఆయా ఫలితాలు సత్వరమే రావు.
ఒక్క మాటలో చెప్పాలంటే ఎంత చేసినా అవి ఇంకా ఎంతో చేయాల్సే ఉంటుంది.
ఈ కార్యక్రమాల నిడివి అనంతం.
అలాగే ఈ కార్యక్రమాల ఫలితాలను ఆశించే
వారి మనస్సు ఆ సేవా కార్యక్రమాల భారాన్ని ఎప్పటికీ మోస్తూనే వుండాలి.
ఏతావాతా సాధకులకు భగవదనుభూతి కష్టతరమౌతుంది, అని బాబా అన్నారు.

## సేవా ధర్మంలో ప్రావీణ్యత

ఆకాశంలో సూర్యుడు ప్రతిరోజూ వెలుగులు చిమ్ముతూ ఉంటాడు.
లోకానికి వెలుగులు ఇవ్వడం సూర్యుని లక్షణం. కాబట్టి నిత్యం ప్రకాశిస్తాడు.
అంతేకానీ ఆయన ఏదో ఆశించి ప్రకాశించడు కదా!
అలాగే అవతారుడు, సద్గురువులు కూడా సమాజం నుండి, మానవాళి నుండీ
ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా తమ సేవలు అందిస్తారు.
వారి ఉనికి ఈ సృష్టిలోని జీవరాశులు అన్నింటికి భౌతిక, ఆధ్యాత్మిక ఉన్నతిని
కలుగజేస్తుంది. సామాన్య మానవాళి చేసే నిస్వార్థసేవకు,
సద్గురువు చేసే సేవకు మధ్య చాలా వ్యత్యాసం వుంది.
సద్గురువులు సేవా జీవితమును గడుపుతారు.
"సేవా ధర్మంలో ప్రావీణ్యత" కేవలం అవతారుడు లేక సద్గురువులకి
మాత్రమే సాధ్యమవుతుందని మెహెర్‌బాబా స్పష్టం చేశారు.

# మాయను ఎలా దాటాలి

**– శ్రీమతి గౌరి, హైదరాబాద్**

బాబా మద్రాసులో ఉండగా మాయ గురించి ఇలా వివరంగా చెప్పారు.
సంపత్ అయ్యంగార్ తదితర బాబా ప్రేమికులు ఆ సమావేశంలో ఉన్నారు.
సముద్రపు అడుగున ఉన్న ముత్యాన్ని నీవు పొందాలంటే ఒడ్డున కూర్చొని దాన్ని బయటకు రా! రమ్మంటే వస్తుందా? అని ప్రశ్నించారు.
నిజంగా సముద్ర గర్భంలో వున్న ముత్యం నీక్కావాలంటే, ఆ సముద్రపు అడుగుకు చేరి ముత్యాన్ని చేజిక్కించుకునే ప్రయత్నం చేయాలి.
సముద్రపు నీటిని మాయ అని అనుకుందాం.
ఆ ముత్యం పరమాత్మ అనుకుందాం.
ఆధ్యాత్మిక శాసనం ప్రకారం నీళ్ళలో దిగినవాడు తడవ కూడదు.
చుక్క నీరు కూడా అతడిని తాక రాదు.
ఇది అసాధ్యం కదా!!
నీళ్ళను తాకకుండా, తడవకుండా నీటి అడుగుకు ఎవరైనా ఎలా చేరగల్గుతారు?
నీళ్ళల్లో తడవకుండా నీటి అడుగుభాగానికి చేరాలంటే
తడవకుండా వుండే సూట్ నొకదాన్ని అతడు ధరించాలి.
ఆక్సిజన్ కోసం ఎయిర్ ట్యాంక్‌ను తనతో తీసికెళ్ళితే
సముద్రపు అడుగున గల ముత్యాన్ని సొంతం చేసుకోగలడు.
ఆధ్యాత్మికతతో పోల్చి చెప్పుకుంటే
సముద్రపు నీరు – **మాయ.,**
ముత్యం – **దైవం**
నీళ్ళలో దిగేవాడు – **సాధకుడు,**
అతడు తడవకుండా ధరించే దుస్తులు – **ప్రేమ,**
ప్రపంచాన్ని పరిత్యజించడానికి గల సంసిద్ధత.
సముద్రపు ఒడ్డున ఉన్న వ్యక్తి లేదా ఎయిర్ కంప్రషర్‌ను చూసే
వ్యక్తి – **సద్గురువు.**
సద్గురువు సహాయం లేదా ఎయిర్ కంప్రషర్ సహాయం
లేకుండా ఏ పని జరగదు.
ఎయిర్ కంప్రెషర్ పనిచేయకపోతే నీళ్ళల్లోకి దిగి
అడుగున ఉన్న ముత్యం చేజిక్కించుకోవడం సాధ్యపడదు.

అంటే మాయలోనే వుంటూ మాయ యొక్క సంకెళ్ళ నుండి ముక్తి పొందలేదు.
ఒక వ్యక్తి తన ప్రాపంచిక విధులను నెరవేరుస్తూనే వాటికి దూరంగా వుండాలి.
అంటే అర్ధం అందరికీ దూరంగా వుండి విధులను నిర్లక్ష్యం చేయమని కాదు.
వాటితో బాంధవ్యాన్ని ఎక్కువగా పెట్టుకోకూడదు.
పెన్ను నీది, దానిని నీవు వ్రాయడానికి ఉపయోగిస్తావు.
ఒకవేళ నీవు దానిని పోగొట్టుకుంటే నీవు దాని గురించి
లెక్కచేయకూడదు.
పోతేపోనీ అన్నట్లు సంబంధం లేకుండా వుండాలి.
బ్రహ్మైక్యం అంటే అర్ధం ముక్తి.
ముక్తి అంటే మాయ యొక్క బంధనాల నుండి స్వేచ్ఛ పొందడం.
మాయ నుండి బయటపడాలంటే మాయలోనే వుండి సాధించాలి.
కాబట్టి మాయలోనే వుండు, కాని దానిలో కూరుకుపోకు.
మాయ యొక్క ఉచ్చులకు, జిత్తులకు దూరంగా వుండు అని
బాబా తన ప్రవచనములో స్పష్టంగా పేర్కొన్నారు.



# పోలీస్టోన్ విగ్రహాలు

అవతార్ మెహెర్‌బాబా పోలీస్టోన్ విగ్రహాలను (15" × 10") శ్రీనివాసకుమార్, కరీంనగర్ తయారుచేశారు. ఈ విగ్రహాల ప్రత్యేకత ఏమంటే రాత్రిపూట కూడా అవతారుని చిత్రం వెలుగులు చిమ్ముతూ కనిపిస్తుంది. విగ్రహం ఖరీదు రూ. 2150/- గా పేర్కొన్నారు. ఆసక్తిగలవారు Email: sareugifts@gmail.com , Sareu Marketing, 4-5-29, Thilak Road, Karimnagar, Ph: 9490286599 ను సంప్రదించగలరు.

# బుడ్డయ్య గుప్త

శ్రీ బుడ్డయ్య గుప్త (86) రామాయం పేట, మెదక్ జిల్లా, ఆగష్టు 2న మధ్యాహ్నం 2.40 ప్రాంతంలో అవతారునిలో ఐక్యమయినట్లు స్థానిక సెంటర్ కార్యదర్శి శ్రీ రామచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి కుమారుడు శ్రీ ఏలూరి రవీంద్ర బాబా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని ఆయన అన్నారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-4 (1929 మే నుండి) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

*(గత సంచిక తరువాయి)*

ఈ అవసరానికీ, ఆ అవసరానికీ అంటూ కొండపైన వేసిన గదులన్నీ
జూన్ 17న పడగొట్టారు.
బాబావారి సంగతి తెలుసుగా పాఠకులకి.
శ్రీవారు ఏపని చేసినా దానికొక పరమార్థం వుంటుంది.
అది ఇదీ అని ఇదమిద్దంగా చెప్పరు ప్రతిసారీ.
మండలివారూ అడగరు.
విధేయత అంటే చెప్పిన ప్రతి మాటకీ బుర్ర వూపడం కాదు.
చెప్పిన మాటని వినడం, చెప్పని మాటను అడగకపోవడము విధేయతే.
ఈ విషయంలో మండలివారికి నూటికి నూరు మార్కులు వస్తాయి.
ఇంతకీ కొండపైన వేసిన గదులను ఎందుకు పడగొట్టారన్న ధర్మసందేహం
వస్తే పాఠకమహాశయా కాస్సేపు ఓపిక పట్టండి.
కాస్సేపటిలో మీకే తెలుస్తుంది.
సరే మళ్ళా మెహెరీశుని కథలోకి వస్తే,
జూన్ 21వ తేదీన ప్రేమాశ్రమం పిల్లల దశ తిరిగింది.
మీకు పాఠాలు నేనే చెప్తానన్నారు బాబావారు.
అనటమే కాదు ఉదయం ఎనిమిదింటి నుండి మూడు గంటలసేపు
క్లాసుతీసుకొని, ఎన్నో కొత్త సంగతుల్ని పిల్లలకి వివరించసాగారు.
సృష్టికర్త చేతనే స్వయంగా సృష్టి పాఠాలు చెప్పించుకోవడం ఎంతో అదృష్టం కదూ.
ఇంతటి అదృష్టానికి అర్హులైన భక్త ప్రహ్లాదులు ఎంతమందో తెలుసా?
కేవలం నలుగురు అంటే నలుగురే.
వాళ్ళ ఆనందాన్ని మాటల్లో చెప్పలేము.
వాళ్ళ కళ్ళల్లో కాంతికి అద్దం పట్టలేము.
ఒక్క మాటలో చెప్పాలంటే,
ఆ నలుగురిలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

వీళ్ళకి వంట బాబావారే స్వయంగా చేస్తున్నారు.
దగ్గర వుండి తినిపిస్తున్నారు.
వంటపనిలో బాబావారికి ఓ ఇద్దరు కుర్రాళ్ళు సహాయపడుతున్నారనుకోండి.
మన ప్రహ్లాదులని బాబావారు సంగీతం నేర్చుకోమన్నారు.
జాల్ సంగీతం నేర్పుతాడు.
శ్రద్ధగా నేర్చుకోండి అన్నారు.
జాల్ ఎవరో తెలుసుగా మీకు.
అతను స్వయానా తమ్ముడు బాబావారికి.
ఇలా, అన్నగారు, తమ్ముడు నలుగురు కొత్త ప్రేమాశ్రమం పిల్లల్ని
భావిపౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.
రోజులు దొర్లుతున్నాయి. జూన్ నెల కావటంతో ఎండలు లేవు.
అలా అని వర్షాలు అంతగా లేవు.
మెహెరాబాద్‌లో ఎక్కువ వర్షాలు ఆగష్టు సెప్టెంబరులో పడతాయట.
జూన్, జూలై నెలల్లో వర్షాలు అంతగా ఇబ్బంది పెట్టవు.
ఒక్కోసారి మాత్రం వర్షం పట్టుకొంటే ఆగదు సరికదా
ఆరంగావ్ ప్రక్కనే వున్న కొండవాగు పొంగి ప్రవహిస్తుంది.
సరే ఆ సంగతి అలా వుంచితే,
బాబావారి దగ్గర చదువుకుంటున్న ఆరంగావ్ పిల్లలకి
ఏదైనా ఉపాధి కల్పిస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది.
ఈ పిల్లలకి మోటారు వర్క్‌షాపులో పని నేర్పిస్తే బాగుంటుంది.
ప్రింటింగ్ ప్రెస్‌లో పని నేర్చుకున్నా మంచిదే.
ఇందువల్ల వీళ్ళ బ్రతుకు వీళ్ళు బ్రతుకుతారు.
తిండికి ఢోకా వుండదు అని బాబావారు శెలవిచ్చారు.
పిల్లలకి చదువుతోపాటు నీతి వాఖ్యాలు బోధించాలి.
నైతిక విలువలు నేర్పాలి.
నీతిచంద్రిక తెలియకపోతే ఎంత చదివినా దండగే.
ఎన్ని తెలివి తేటలు వున్నా క్లాసులో ఫస్టు వచ్చినా సరే
నైతిక విలువలని ఔపోసన పట్టకపోతే ఏమీ లాభం లేదు.
ఎందుకంటే ఈవాళ్టి కుర్రాళ్ళే కదా రేపటి పౌరులు.
అందుకనే వీళ్ళకి చక్కని నైతిక విలువలు నేర్పాలన్నది నా సంకల్పం.
బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలన్నది నా అభిమతం అన్నారు!
నీతి నియమాలు నేర్చుకోకపోతే, తెలుసుకోకపోతే,

ఎంత చదువు చదివినా శుద్ధ దండుగ అని బాబావారు స్పష్టం చేశారు.
ప్రేమాశ్రమం పిల్లలు అందరూ చిన్నవాళ్ళు కాదు.
కొంతమంది కొంచెం పెద్దవాళ్ళ క్రిందే లెక్క.
పరంధాముడి కొలువులో వయస్సుతో పనిలేదు కాబట్టి
ఈ పిల్లలకి కూడా వాళ్ళ పూర్వజన్మ సుకృతం కొద్దీ ప్రేమాశ్రమంలో జాగా దొరికింది.
ఒకరోజున బాబావారేమన్నారో తెలుసా వీళ్ళ గురించి,
వీళ్ళు పెరిగి పెద్దయ్యాక పెళ్ళి చేసుకోకపోతేనే మంచిది అన్నారు.
ఇలా ఎందుకు అంటున్నార్రా బాబావారని ఆశ్చర్యపడ్డారు మండలి.
వాళ్ళ సందేహాన్ని బాబావారు తీర్చారు.
వీళ్ళు కనుక బ్రహ్మచారులుగానే వుంటేనే వాళ్ళకి మంచిది.
ఎందుకంటే, అప్పుడే వీళ్ళు నిగ్గుతేరుతారు.
మంచి కార్యకర్తలవుతారు.
ఆధ్యాత్మిక మార్గంలో నలుగురికీ సహాయ పడగలుగుతారు.
దత్తు సంగతే తీసుకోండి, దత్తు కాకపోతే వసంత్,
వసంత్ సంగతే తీసుకోండి.
ఇటువంటి కుర్రాళ్ళకి బలవంతంగా పెళ్ళి చేస్తే
వీళ్ళ కోసం పడిన శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది అన్నారు.
పిల్లల పేరున ట్రుస్టు పెడదాము అన్నారు బాబావారొకరోజున.
మంచి ఆలోచన అన్నారు మండలి.
ఈ ట్రస్టు కొత్త ప్రేమాశ్రమం పిల్లలకోసం.
మరి వాళ్ళు పెరిగి పెద్దయ్యాక పెళ్ళి చేసుకుంటారా?
బ్రహ్మచారులుగా వుంటారా?
ఏమో! ఎవరు చెప్పగలరు భవిష్యవాక్కు.
తెలిసిన బాబావారు తమకి ఏమీ తెలియనట్లు వుంటారు.
ఒకవేళ అమ్మానాన్న ఒత్తిడికి వీళ్ళు కనుక పెళ్ళి చేసుకొంటే?
ఏమో! చేసుకున్నా చేసుకోవచ్చు.
మరి అప్పుడు, ఈ ట్రస్టు, ఈ హడావుడి ఈ శ్రమ అంతా దండగే కదా.
బాబావారీ మాటే అన్నారు.
ఆరంగావ్ వెళ్ళండి. వీళ్ళ తల్లిదండ్రులని కలవండి.
నా అభిప్రాయం చెప్పండి వాళ్ళకి అన్నారు.
అలా, బాబావారి ఆజ్ఞ పైన విష్ణు, ఛగన్ ఆరంగావ్‌కి జూన్ 24వ తేదీన బయలుదేరారు.
పిల్లల తల్లిదండ్రులని కలసి, బాబా కార్యక్రమానికి అడ్డం కావద్దు అని

వాళ్ళకి నచ్చ చెప్పాలని అనుకొన్నారు.
ఆరంగావ్ ప్రక్కనే ఓ చిన్న వాగున్న సంగతి పాఠకులకి తెలుసుగా!
వర్షాకాలం కావటంతో వాగులోకి నీళ్ళు బాగా వచ్చాయి.
పురకలు వేస్తూ ప్రవహిస్తోంది వాగు.
దాటగలమా లేదా అని సందేహిస్తూనే నీళ్ళలోకి దిగారు.
కాలు జారింది విష్ణుకి.
ఏమయిందో తెలిసేలోగా కొట్టుకుపోతున్నాడు.
బాబా బాబా అన్న అతని కేకలకి వెనక్కి చూసిన ఛగన్,
ఈదుతూ వెళ్ళి విష్ణుని పట్టుకొన్నాడు.
ఒడ్డుకి చేర్చాడు.
నీళ్ళ ఓడుతున్న బట్టలతోనే పిల్లల ఇళ్ళకి వెళ్ళారు.
నలుగురి తల్లిదండ్రులనీ కలిశారు.
బాబావారి మాటని వాళ్ళ చెవిన వేశారు.
కొండపైకి రమ్మనారు.
దానిదేముంది ఈపేరు చెప్పి బాబావారిని దర్శించుకోవచ్చు అంటూ
వాళ్ళు బయలుదేరారు.
ఇలా అందరూ మెహెరాబాద్ కొండపైకి వచ్చారు.
తడిసి ముద్దయిన ఛగన్, విష్ణు జరిగిన కథ చెప్పారు.
బాబావారికి తెలియకపోతే కదా ఈ సంగతులన్నీ తల పంకించారు.
చిరునవ్వునవ్వారు.
పిల్లల గురించి ఏమంటారని తల్లిదండ్రులని అడిగారు.
మేము అనేది ఏముంది బాబా,
మీదగ్గరే మా పిల్లలు వుంటారంటే, మాకు ఇంకేమికావాలి.
అంతకంటే అదృష్టం ఇంకేమైనా వుంటుందా మాకు అన్నారు.
మరి పెళ్ళి గురించి ఏమంటారని బాబావారు ప్రశ్నించారు.
ఏమంటాం బాబా అంటూ నీళ్ళు నమిలారు.
మనవళ్ళు, మునిమనవళ్ళతో ఆడుకోవాలని ఎవరికి వుండదు బాబా అన్నారు.
వాళ్ళ ఆంతర్యం బాబావారికి తెలీకపోతే కదా!
అందుకనే ఆనాటి చర్చపై తెరదించారు.
ప్రస్తుతానికి ఓ పని చేయండి.
పిల్లల్ని నాదగ్గరే వుంచండి.
ఎంత కాలం అంటారా!

ఓ ఏడాది వుంచండి.
లేదూ రెండేళ్ళు మహా అయితే నాలుగేళ్ళు వుంటారు.
వాళ్ళ ఆలనాపాలనా గురించి బెంగపెట్టుకోవద్దు.
వాళ్ళ బాగోగుల్ని నేనే చూస్తాను.
మీకావిషయంలో దిగులు వద్దు.
వాళ్ళ పెళ్ళి కూడా నేనే చేయిస్తాను.
అది ఎప్పుడు అని అడగకండి.
నా ఇచ్ఛ ప్రకారం యుక్త వయస్సు రాగానే
వాళ్ళు ఓ ఇంటివారవుతారు.
కాబట్టి మీరేమీ కంగారు పడకండి.
మా పిల్లగాళ్ళేమైపోతారా అన్న దిగులు వద్దు.
ఇకపోతే, వాళ్ళందరికీ ఏదో ఇంత ఉపాధి కల్పిస్తున్నాను కదా.
అదీ ప్రింటింగ్ ప్రెస్‌లోనో, కార్ల గ్యారేజీలోనో వీళ్ళని పనికి పెడుతున్నాను.
వాళ్ళకి వచ్చే జీతాన్ని మీకే పంపుతారు.
ఏమంటారని బాబా అడిగారు.
మీమాట కాదంటామా అన్నారు వాళ్ళు.
అయితే ఈ మాట మనస్ఫూర్తిగా అన్నమాట కాదని
రెండు రోజుల్లోనే తేలిపోయింది.
అది ఎలా జరిగిందీ అంటే, ...
వసంత్‌కి పిలుపు వచ్చింది, ఒరేయ్, మీనాన్న రమ్మంటున్నాడురా అని.
ఆరంగావ్ నుంచి వచ్చారు కొందరు.
వెంటనే ఇంటికి పరుగెత్తాడు.
అంతే వాడిని బండి ఎక్కించి జామ్‌ఖేడ్‌కి తీసుకుపోయారు.
నేను రానంటే రానని వాడు ఎంత ఏడ్చి గోలచేసినా
వాడి తండ్రి పట్టించుకోలేదు.
నువ్వు పెళ్ళి చేసుకోవాల్సిందేనన్నాడు.
పెళ్ళి జామ్‌ఖేడ్‌లో జరుగుతుందన్నాడు.
ఆ వూరేమీ దగ్గరలేదు.
ఇక్కడకి అరవై మైళ్ళ దూరం.
పాపం, ఆ పసివాడు ఏడుస్తూనే బండి ఎక్కాడు.
బాల్య వివాహాలు ఇప్పుడైతే నిషేధం.
కానీ 1929వ దశకంలో నిషేధాలు లేవు సరికదా

బాల్య వివాహాలు చేయకపోతే తప్పుపట్టే రోజులవి.
ఈ సంగతి తెలియగానే బాబావారు కొత్త ప్రేమాశ్రమంలో
ముస్లిం పిల్లల విభాగాన్ని మూసేశారు.
ఆఘా ఆలీనీ, ఆలీ అక్బర్‌నీ, రావ్ సాహెబ్ దగ్గర వుండమన్నారు.
ఆయన బస కొండపైనే..
అంటే ఈ ఆలీల ద్వయం కొండపైనే వుండగలిగారు.
అబ్దుల్లా, అదే ఛోటా బాబా, అప్పట్లో పురుషమండలితో వుంటున్నాడు.
కళింగర్ కూడా వాళ్ళ దగ్గరే వుంటున్నాడు.
వీళ్ళ బసని మార్చలేదు.
కానీ షాపూర్‌ని మాత్రం మిగతా పిల్లలతో వుండమన్నారు.
నేనేం తప్పు చేశానని వాడు బాధపడ్డాడు కానీ "ప్రభువాజ్ఞ" అనుకొంటూ,
మిగతా పిల్లలతో సర్దుకుపోయాడు.
బ్రహ్మచారి యువరాజు అంటూ వేల్స్ రాకుమారుడిపై
టైమ్స్ ఆఫ్ ఇండియా దిన పత్రిక సంపాదకీయం వ్రాసింది.
ఈ రాకుమారుడే దరిమిలా రోజుల్లో కొత్త ఎడ్వర్డ్‌గా బ్రిటీషు సింహాసనం ఎక్కాడు.
గతంలోనూ ఏడుగురు ఎడ్వర్డ్ చక్రవర్తులు పరిపాలించడం వల్ల,
ఈ బ్రహ్మచారి ఎనిమిదవ ఎడ్వర్డ్‌గా చరిత్రలో నిలిచాడు.
ఆ సంగతి అలా వుంచితే,
టైమ్స్ ఆఫ్ ఇండియా సంపాదకీయం జూన్ 25వ తేదీన చర్చనీయాంశం అయింది.
మెహెరాబాద్‌లో బాబావారు కూడా స్పందించారు.
ఏమన్నారో తెలుసా!
యువరాజు గుణవంతుడు.
చక్రవర్తి కాబోతున్న వ్యక్తి.
అయినా శీలవంతుడు అన్నారు.
తమ దగ్గరకే వస్తాడన్నారు.
అతగాడికి తమతో అనుబంధం ఇప్పటిది కాదన్నారు.
గత జన్మలోనే ఏర్పడిందీ బంధం అన్నారు.
ఎప్పటిలా, ఎప్పుడు, ఎలా అని మండలివారు ప్రశ్నించ లేదు.
అలా అని వాళ్ళు బుర్రకి పనిచెప్పకుండానూ వుండలేదు.
ఎందుకంటే బాబావారు ప్రస్తావించిన వ్యక్తి సామాన్యుడు కాదు కదా.
సూర్యుడు అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యానికి కాబోయే చక్రవర్తి.
మరి అటువంటి వ్యక్తి బాబాలో లీనం అవుతాడని వినగానే,

అబ్బో! ఎంత అదృష్టమో యువరాజుది అని ఆశ్చర్యపడ్డారు.
అయితే ఎవరూ పెదవి విప్పి మాట్లాడలేదు.
వాళ్ళని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ప్రశ్నలు,
ఆలోచనలు మనస్సుకే పరిమితమయినాయి.
ఈ శక్తి వల్లనే కాబోసు వాళ్ళు బాబావారి మండలి కాగలిగారు.
మీ ఆలోచనల్ని కాస్సేపు ప్రక్కన బెట్టి
నా మాటని ఆలకించమన్నట్లు బాబావారు కొత్త మాట ఒకటి శెలవిచ్చారు.
నెపోలియన్ శివాజీ వంటి పరాక్రమవంతులు అంటే తమకు ఇష్టం అన్నారు.
వాళ్ళు పిరికి పందలు కారు.
వీరులు, శూరులు, ధైర్య సాహసాలు మూర్తీభవించిన
వ్యక్తులని కొనియాడారు.
నెపోలియన్ సంగతి తీసుకోండి, ఆఖరి క్షణం వరకు వీరోచితంగా పోరాడాడు అన్నారు.
అలెగ్జాండర్ కూడా గొప్ప యోధుడు.
శౌర్యానికి పెట్టింది పేరు అన్నారు.
మన అక్బరు చక్రవర్తికి కూడా ధైర్యం ఎక్కువే.
అయితే శివాజీతో సరితూగలేడన్నారు.
నెపోలియన్, శివాజీ, అలగ్జాండరు, అక్బరు వీళ్ళెవరూ యుద్ధరంగం నుంచి
వెనక్కి తిరగలేదు ఎప్పుడూ.
గెలుస్తామన్న నమ్మకం ఏమాత్రం లేకపోయినా సరే,
సేనల్ని ముందుండి నడిపించారు.
ఇదీ వీరుల లక్షణం అన్నది.
మరణమో, వీర స్వర్గమో అంటూ చివరి రక్తపు బొట్టు వరకూ పోరాడాలని అంటూ
బాబావారు ఆనాటి బ్రహ్మచారి యువరాజుపై చర్చ ముగించారు.

**"రుద్ధ కంఠములు - రుధిర హృదయములు"**

అనే రమ్జూ అబ్దుల్లా పుస్తకం ముద్రణ పూర్తయింది.
జూన్ 26న ఆ పుస్తకం ప్రతులు మెహెరాబాద్‌కి వచ్చాయి.
ప్రేమాశ్రమం పిల్లల కథ ఈ పుస్తకం ఇతివృత్తం.
ఆఘా ఆలీ, ఆలీ అక్బర్లు ఈ కథలో ప్రధాన పాత్రధారులు.
వాళ్ళకి బాబావారంటే పిచ్చి ప్రేమ.
ప్రభు సన్నిధి తప్ప వాళ్ళకేమీ అక్కర్లేదు.
ప్రభు నామస్మరణ వాళ్ళకి అనిర్వచనీయమైన ఆనందం తెస్తుంది.
నామ గానామృతం వాళ్ళని మరో లోకానికి తీసుకువెళ్తుంది.

చూసిన వాళ్ళకి ఏమయిందా వీళ్ళకి అని భయం పుట్టిస్తుంది.
వీళ్ళ కధని రమ్జూ విన్నాడు.
కొంత ప్రత్యక్షంగా చూశాడు.
ఈ పిల్లల కధని నలుగురుకీ తెలియాలన్న సంకల్పంతో ప్రేమాశ్రమం పిల్లల అందరి అనుభవాలని సేకరించి, వాటికి పుస్తకరూపం ఇచ్చాడు.
మరి అటువంటి పుస్తకం రాగానే బాబావారి స్పందన ఎలా వుంటుందో ఊహించగలరా మీరు పాఠకమహాశయా!
తమకి ఇష్టమైన పిల్లల, అనుభవాల, అనుభూతుల సమాహారం ఈ పుస్తకం.
కాబట్టి బాబావారు రమ్జూ వీపు తట్టి శహభాష్ చెప్పాలి.
కానీ అలా ఏమీ జరగలేదు.
అసలు పుస్తకం వచ్చిన వైనమే గమనించనట్లు మిన్నకున్నారు బాబా.
బాబావారి అనాసక్తి, మనబోటి వాళ్ళకి ఏడుపు తెస్తుంది.
అయ్యో, ప్రభువు ఎందుకు పట్టించుకోవటం లేదో అని మదన పడతాము.
పుస్తక రచయిత రమ్జూ మనవంటివాడు కాదు కదా.
బాబావారి సేవలో పడి తరించిన ధన్యుడు.
ప్రేమాశ్రమం పిల్లల గురించి బాబావారు అంతగా పట్టించుకోవటం లేదని తెలుసు.
పుస్తకం పట్ల అనాసక్తి కూడా వాళ్ళ పట్ల చూపిస్తున్న అనాసక్తిలో భాగమేననుకున్నాడు.
ఇందుకు ఏదో కారణం వుండి వుంటుందని భావించాడు.
అందుకనే బాబావారి అనాసక్తికి క్రుంగిపోలేదు.
ఇదేమీ పట్టని బాబావారు నాసిక్‌కి అంటే 26వ తేదీన బయల్దేరారు.
రమ్జూ పుస్తకం వచ్చిన కాసేపటికే కారు ఎక్కారు.
రెండు మూడు గంటల్లో నాసిక్‌లో దిగారు.
బాబా రాక స్త్రీ మండలికి అమితానందం కల్గించింది.
రెండు రోజులున్నారు బాబావారక్కడ నాసిక్‌లో.
28వ తేదీన బాబావారు మెహెరాబాద్‌కి వాపసు వచ్చారు.
బాబావారు ఏడేళ్ళగా నల్లకోటు వేసుకుంటున్నారు. కొండపై మ్యూజియంలో వుంచారీ కోటుని ఇప్పుడు.
ఈసారి మెహెరాబాద్‌కి వెళ్ళినప్పుడు తప్పక చూడండి.
సాకోరి నివాసి యశ్వంత్ రావ్ కానుక ఇది.
పాత పడింది. చిల్లులు పడ్డాయి. అనేక చోట్ల చిరిగింది.
చిరుగులు కుట్టిస్తున్నారే తప్ప, బాబావారు నల్ల కోటుని మూల పారేయలేదు.
"ఎందుకు బాబా! ఈ పాత కోటు.

కొత్తది కుట్టిస్తాము” అని మండలివారు అనడం,
అబ్బే! ఎందుకు ఇది బాగుంది కదా, అని బాబావారు అనడం
వీళ్ళ సంభాషణ వింటున్నవాళ్ళు ఔరా! ఏమి ఈ వింత అని
ముక్కున వేలు వేసుకోవటం సర్వ సాధారణమయింది.
బాబావారు మళ్ళా దేశాటనకి బయలుదేరుతున్నారు
కాబట్టి, కొత్త కోటు కుట్టిస్తే బాగుంటుందని మండలివారనుకున్నారు.
ఈ మాటనే బాబావారితో జూన్ 29న అన్నారు.
అనటం కాదు, బాబా మీరు మా మాట కాదనకండి అని ప్రాధేయపడ్డారు.
సరే మీ ఇష్టం అన్నారు బాబా.
వెంటనే రమ్జూ కోటు కోసం మంచి గుడ్డ తెస్తానంటూ పూనే బస్సు ఎక్కాడు.
విష్ణు నగర్ దారి పట్టాడు టైలర్ కోసం.
కొలతలు తీసుకొని కోటు కుట్టే టైలర్ కావాలి కదా.
ఎందుకింత తొందరో వీళ్ళకి అంటే,
వాళ్ళకి కాకపోతే ఇంకెవరికి వుంటుంది తొందర.
బాబావారి సంగతి వారికి తెలిసినట్లు ఇంకెవరికి తెలుసు కనుక.
ఆలస్యం చేస్తే బాబావారు మళ్ళా వద్దంటారేమో.
ప్రభువు ఔనన్నాక, ఆలస్యం చేయటం దేనికి అనుకొన్నారు.
అలా చాక్లెట్ రంగు కోటు నాలుగు రోజుల్లో రెడీ అయ్యింది.
బాబావారికి నచ్చిందా! లేదా! ఏమో తెలీదు.
మండలివారికి మాత్రం నచ్చింది. హమ్మయ్య ఆ చిరుగుల అతుకుల బొంత
కోటుని దాచేయవచ్చుననుకొన్నారు.
పాతదేమి ఖర్మ, కొత్తదీ దాచండి అంటున్నట్లు బాబావారు కొత్త కోటుని
విష్ణు చేతిలో పెట్టారు. జాగ్రత్తగా దాచిపెట్టు అన్నారు.
జూన్ నెలకి అలా, ఆ ప్రకారంగా తెరపడింది.
జూలై ఒకటిన బాబావారి దృష్టి కొత్త కార్యక్రమాలపైకి మళ్ళింది.
ఇహపై ఏం చేయాలి?
ఎక్కడికి వెళ్ళాలి! ఎప్పుడు బయలుదేరాలి!
ఇవి చర్చనీయంశాలయినాయి. ఈ ఆశ్రమం మూసేద్దామని వుందన్నారు బాబా.
కాశ్మీరుకు వెళ్ళాలనుకొంటున్నామన్నారు.
ఆఘూ ఆలీ, ఆలీ అక్బరు, అబ్దుల్లాలని వెంట తీసుకువెళతామన్నారు.

**– సశేషం**

### తొలితరం పాశ్చాత్య బాబా ప్రేమికురాలు

# ఎలిజబెత్ పాటర్‌సన్



**ఎలిజబెత్ పాటర్‌సన్** మెహెర్‌బాబాను తొలిసారిగా 1932 మే 24న అమెరికాలో దర్శించుకుంది.

ఆ తొలి దర్శనంలోనే మెహెర్‌బాబా తనకెంతో కాలంగా తెలుసు అనే భావం కల్గిందని ఆమె అంటుంది. అప్పటికే మెహెర్‌బాబా మౌనంగా వున్నారని ఆమెకి తెలుసు.

"ఆ సమయంలో నేనూ మౌనంగానే వున్నాను.

ఆయన్ని ఎక్కడ చూసానా? అని గుర్తుకు తెచ్చుకుంటూ నోట మాట రాకుండా నిశ్శబ్దంగా స్థానువులా చాలాసేపు ఉండిపోయానని'' ఆమె తన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ చెబుతుంది. ఏమో! బాగా పరిచయమున్నట్లే వుంది. ఐతే ఎక్కడ చూశానో గుర్తుకు రావడంలేదు. ఆ తర్వాత నెమ్మదిగా బాబాతోపాటు బయటకు వెళ్ళాం. ఆ ప్రాంతంలోనే వున్న పూలతోట దగ్గరకు చేరుకున్నాం.

ఆ ఆరుబయట అందరూ తలా ఒకచోట తిరుగుతుండగా నేను మాత్రం
బాబాకు సన్నిహితంగానే వున్నాను. దగ్గర్లోని పూలకుండీలోని పింక్ పువ్వు
ఒకటి బాబా కోసి, నా చేతికి ఇస్తూ ఆ పువ్వుని బద్ధంగా దాచుకోమన్నారు బాబా.
ఈ మాటల్ని బాబా నాకేసి చూస్తూ తన అక్షరఫలకంపై రాశారు.
బాబాతోనే వున్న కాకాబారియా అక్షరాలు చదివి నాకు అర్థమయ్యేలా చెప్పాడు.
అంతేకాదు ఆ పువ్వును జాగ్రత్తగా దాచిపెట్టుకుని,
బాబా ఎప్పుడు ఇచ్చారో ఆ తేదీని గుర్తుపెట్టుకోమన్నారు.
ఆ తర్వాత అంతా అర్థమౌతుందన్నారు.
ఆ రోజు సాయంత్రం ఇంటికి వెళ్ళాక ఆ పింక్ ఫ్లవర్‌ని నా దగ్గరున్న
బైబిల్ గ్రంథంలో దాచాను.
**ఆ పువ్వు క్రింద మెహెర్‌బాబా 1932 మే 24 అని రాసాను.**
సుమారు రెండు దశాబ్దాల తర్వాత మెహెర్‌బాబా ఇచ్చిన పింక్ పువ్వు,
తన బైబిల్‌లో రాసుకున్న తేదీ వివరాలు ఆమె కంటతడిపెట్టించాయి.
ఈ 20 సంవత్సరాలలో ఏం జరిగింది... ఈ సమగ్ర సమాచారంకై
సెప్టెంబరు 2013 మెహెర్‌బాబా సంచిక కోసం వేచి చూడాల్సిందే!!

# దివ్య శాసనం

**శ్రీమతి ఎస్.ఎస్. లక్ష్మీ కృష్ణమూర్తి, కాకినాడ, అమెరికా నుండి.**

మానవులమైన మనకు బాధలంటే భయం. ప్రతిఒక్కరం అనుక్షణం ఆనందం కోరుకుంటాం. బాధల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాం. ఐతే, కొందరు నిరంతరం బాధలను భరిస్తూనే ఉంటారు. అవతారుడైన మెహెర్‌బాబా కష్టాలను కానుకగా స్వీకరించమన్నారు. కష్టాలను అనుభవించడం ద్వారా సంస్కారాలు నశిస్తాయని, స్థూల ప్రపంచంలో బాధలననుభవించడమే మానవులకు ఉత్తమమని బాబా ఉపదేశించారు.

జీవితంలో ఎదురయ్యే కష్టాల వల్లనో, తీరని కోరికల వల్ల అసంతృప్తి కారణంగానో మానవుడెప్పుడూ విచారంగా కనిపిస్తాడు. అప్పుడప్పుడు సుఖసంతోషాలు నల్లటి మబ్బుల మధ్య ఇంద్రధనస్సులా మెరసి మాయమవుతూ ఉంటాయి. అలా మానవులకు కష్టసుఖాలు కావడికుండల్లా ఒకసారి బాధలు, మరొకసారి సంతోషం ఒకదాని వెంట మరొకటి వస్తూనే ఉంటాయి.

మరి ఈ బాధలకు కారణాలు వాటి నివారణామార్గాల గురించి మెహెర్‌బాబా తన ప్రేమికులకు అనేక సందేశాలిచ్చారు. సుఖదు:ఖాలు, ఆనందానికి గల మూలకారణాలపై బాబా ప్రవచనాలలో ఎంతో స్పష్టంగా వివరించారు.

సాధారణంగా ప్రతి ఒక్కరూ ఆనందం, సుఖాన్ని వాంఛిస్తారు. మానవ మనస్సు కోరికలకు నిలయం. ఒకరు పెద్ద పదవి వస్తే సంతోషంగా వుంటాననుకుంటాడు. మరొకాయన **ధనం మూలం ఇందం జగత్** అని భావిస్తాడు. ఒకనికి జ్ఞానం కావాలి. కొందరు అందం, ఆరోగ్యం కోరుకుంటారు. కీర్తి ప్రతిష్టలు మరికొందరికి ప్రధానం.

ఇలా పలు కోరికలను తీర్చుకునే ప్రయత్నంలో దాదాపుగా ప్రతిఒక్కరూ అనుక్షణం తమ జీవితాంతం శ్రమిస్తారు.

కాని మానవులు సుఖసంతోషాల వెనుక కష్టాలు కూడా కొన్ని పొంచి ఉంటాయనే విషయం మరచిపోతారు. ఆనందంతో పాటు బాధలు కూడా అనివార్యం.

అందుకే బాబా **'కోరికలే అన్ని బాధలకు మూలం'** అన్నారు. కోరికలు స్వార్థం నుండి పుడతాయి. కామ క్రోధాదులకు స్వార్థమే మూలం.

కృష్ణుడు భగవద్గీతలో విషయవాంఛల వలన మానవుడు నశిస్తాడు అని బోధించాడు.

"ధ్యాయతే విషయాన్ పుంస: సంగస్తే ఘూప జాయతే
సంగాత్ సంజాయతే కామ: కామాల్ క్రోధోభి జాయతే
క్రోధాధ్ భవతి సమ్మోహ: సమ్మోహాతే స్మృతి విభ్రమ:
స్మృతి భ్రంశాత్ బుధినాశ్ బుద్ధి నాశాత్ ప్రణశ్యతి"

మెహెర్‌బాబా తన ప్రవచనాలలో 'కోరిక' అనే మహావృక్షం కష్టము, సుఖము అనే రెండురకాల ఫలాలనందిస్తుంది. ఏదో ఒకటే కావాలంటే కుదరదు. రెండురకాల ఫలాలననుభవించవలసిందే అన్నారు. అందుకే కోరికలు లేని దైవీ జీవితాన్ని గడపమన్నారు. అన్నీ నేనే అని నమ్మండి. నామీద పూర్తి భారాన్నుంచి మీ సర్వము సమర్పించినపుడు నేను మీ భారాన్ని వహిస్తానన్నారు బాబా. కోరికలతో నా వద్దకు రావద్దన్నారు. ఆ కోరికలు తీరినా మీకా సంతోషం శాశ్వతంగా ఉండదు. ఒకవేళ తీరకపోతే దు:ఖం తప్పదు. కనుక శాశ్వతానందాన్ని పొందడానికి నన్ను ఆశ్రయించండి అని బాబా వివరించారు.

"కోరికలు మెరుపు తీగల్లాంటివి. ఒక కోరిక తీరితే మరొకటి ఉద్భవిస్తుంది. కొన్ని సమయాలలో క్షణకాలం తృప్తిగా ఆనందం అనిపించినా ఆ తరువాత తిరిగి నిరాశకులోనవుతారు. ఆకలి వేస్తుంది. భోజనం చేస్తాం. కాసేపు ఆనందం. తరువాత మరల ఆకలి బాధ కలుగుతుంది. ఒకేసారి ఎక్కువ తింటే కడుపు నొప్పి అనే బాధ ఉండనే ఉంటుంది.

ప్రపంచంలోని కోరికలన్నీ ఇలాగే ఉంటాయి. ఏ ఒక్కటీ శాశ్వతమైన ఆనందాన్నివ్వలేదు. కోరికలే బాధలకు కారణం. **అది దివ్య శాసనం**" అన్నారు బాబా.

మరి మానవుల కోరికలు అంతమొందేదెలా? అందరూ సన్యాస జీవితాన్ని గడపవలసిందేనా? జీవితం నేర్పే పాఠాలు మనిషికి ఎంత వరకు ఉపయోగపడతాయి? ఇటువంటి ప్రశ్నలకు బాబా ప్రవచనాలలో చక్కని సమాధానాలు దొరుకుతాయి.

కొందరికి జీవితంలో ఎదురయ్యే బాధలకు తీవ్రంగా చలించి పోతారు. వారికి ప్రపంచం పట్ల తాత్కాలికంగా విముఖత కలుగుతుంది. ఆప్తులు మరణించినప్పుడు, ప్రమాదాలలో తమ ప్రియమైనవారు దూరమైనప్పుడు వైరాగ్యం ప్రదర్శిస్తారు. కాని అది ఒకట్రెండు రోజులు మాత్రమే ఉంటుంది. దీన్నే శ్మశాన వైరాగ్యం అంటారు. మనస్సుని కదిలించిన దృశ్యం కనుమరుగయ్యాక మళ్ళీ మనస్సు ప్రపంచంవైపు మళ్ళుతుందని చెప్పి ఉదాహరణగా బాబా ఈ కథలో వివరించారు.

గోపిచంద్ అనే రాజు సత్యాన్వేషనలో తన రాజ్యాన్ని సిరిసంపదలను త్యజించి సన్యసిస్తాడు. ఈ కథాంశాన్ని ఒకసారి ఒక ప్రాంతంలో నాటకంగా ప్రదర్శించగా చూసిన వ్యక్తి చలించి పోతాడు. తాను కూడా ఆ రాజులాగా సన్యసించాలని నిర్ణయించుకుని, తన కుటుంబాన్ని త్యజించి ఒక ఆశ్రమవాసిగా చేరతాడు. ఆ ఆశ్రమవాసులు మాదిరి శిరోమండనం చేయించుకుని కాషాయ వస్త్రాలు ధరిస్తాడు. ఆ తరువాత ఒక చెట్టుక్రింద ధ్యానంలో కూర్చుంటాడు. కొద్దిసేపు ధ్యానం చక్కగానే సాగుతుంది. క్రమంగా మధ్యాహ్నం అయి, సూర్యుడు నడినెత్తిమీదికి రాగానే ధ్యానంపై ధ్యాస తగ్గుతుంది. ఆకలి దప్పికలు బాధిస్తాయి. ఉదయం నుండీ అతడు కనిపించకపోయేసరికి ఆతని భార్యా బంధువులు వెదుక్కుంటూ ఆశ్రమానికి వస్తారు. వారిని చూడగానే కష్ట కాలంలో ఆదుకునే దేవతల్లాగా

భావించి వారి వెంట మారు మాట్లాడకుండా వెళ్ళిపోతాడు.

అలా ఏదో తాత్కాలికంగా కలిగిన ఆవేశంలో కాకుండా జీవితం క్షణభంగురమని, కోరికలు బాధలకు హేతువని నిజమైన జ్ఞానం వలన సంపూర్ణ వైరాగ్యం అలవడుతుందని బాబా అన్నారు. కనిపించే వాటి పట్ల వ్యామోహం తగ్గించుకున్న మానవునకు అన్ని బంధాల నుండి కోరికల నుండి విముక్తి కలిగించేదే సంపూర్ణ వైరాగ్యం అన్నారు.

నిజమైన శాశ్వతానందానికి అవసరమైంది కూడా సంపూర్ణ వైరాగ్యం అన్నారు బాబా.

కోరికలతో నా వద్దకు రావద్దన్నారు బాబా. ఆరోగ్యం, ఉద్యోగం, సంతానం ఇలా అనేక కోరికలతో వచ్చేవారు, దీవించమని వచ్చేవారిని చూసి బాబాకు చాలా చిరాకు కలిగేది. "వీరంతా నన్ను ఎవరని ఊహిస్తున్నారు? నేను ఉన్నతోన్నతుడను. అటువంటి స్థాయికి తగిన కోరిక కోరుకోవాలి" అన్నారు బాబా.

బాబా ఇచ్చిన ప్రతి ప్రవచనం వెనుక ఏదో ఒక బలమైన కారణం ఉంటుంది. మానవుల బలహీనతలు వారి అజ్ఞానం వలన నేను ప్రతి క్షణం శిలువవేయబడుతున్నాను" అన్నారు. మరి బాధలకు నివారణ మార్గం కోరికలనే బలహీనతలను త్యజించడమే అని బాబా, కోరికలు లేనివాడు ఎలా ఉంటాడో కూడా ఇలా చెప్పారు.

కోరికలు లేకపోవడం వలన మానవుడు స్థిరంగా రాయిలా మారతాడు. కోపతాపాలు దరిచేరవు. సంతోషాలకు పొంగడు. దు:ఖం కలిగినపుడు కృంగిపోడు. ధైర్యంగా స్థిర చిత్తంతో జీవితం గడుపుతాడు.

పొగడ్తలకు సంతోషపడదు. నిందలకు లొంగిపోడు. సమతుల్యత కలిగి స్థిత ప్రజ్ఞుడవుతాడు. ఇదే నిజమైన సంతోషానికి మూలం. బాధలు మానసికమైనవి, భౌతికమైనవి. రెండూ మానవులు అనుభవించక తప్పదు. భౌతిక బాధలకంటే మానసిక బాధలు మనిషిని మరింత కృంగదీస్తాయి. భౌతిక బాధలను మానవుడు సహనంతోను, ఆత్మవిశ్వాసంతోను సహించవచ్చు. మానసిక బాధలను నివారించుకోవడం యోగులకు కూడా సాధ్యం కాదు. ఏమీ కోరని వ్యక్తి ఎట్టి పరిస్థితులలోను విచారంతో కృంగిపోడు. ఒకవేళ సింహం బారినపడినా సంతోషంగా ఉండగలుగుతాడు.

బాబా "Don't Worry. Be Happy. I will help you" అన్నారు. విచారించకండి. ఎల్లప్పుడు సంతోషంగా ఉండండి. నేను మీకు సహాయం చేస్తాను అని మనకు అభయమిస్తున్నారు. అంతేగాక ప్రపంచంలో జీవిస్తూ బాధ్యతలను, విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ సర్వము బాబా యిచ్ఛగా భావిస్తే సర్వము త్యజించినవారే అవుతారు. కాని ప్రపంచం నుండి దూరంగా పారిపోయి సన్యాస జీవితం గడపనవసరం లేదన్నారు.

అవతారుని సంపూర్ణ విశ్వాసంతో ప్రేమిస్తూ ఆయన కొంగుని గట్టిగా పట్టుకుంటే ఆయన కృపకు పాత్రులమవుతాం. ఆ ప్రభుని కృపయే మనకు బాధలను సహించే శక్తిని ప్రసాదిస్తుంది. మెహెరుని నామమే మనలను గమ్యం చేరుస్తుంది.

# డాక్టర్ ఘనీతో మా జ్ఞాపకాలు

-ప్రతాప్ ఆహిర్, పూణే.



## విధేయత

విధేయత అంటే ఏమిటి? ఎవరైనా ఏదైనా ఆజ్ఞాపిస్తే, ఆ ఆజ్ఞల్ని తు.చ. తప్పక అమలు చేయడమే విధేయత!! ఆర్మీలో కూడా పై అధికారి ఆజ్ఞల్ని పాటించి ఆ తర్వాత ఇబ్బందులు ఫిర్యాదులు ఏవైనా వుంటే చెప్పుకునే వీలుంటుంది. ఐతే, సద్గురువు సమక్షంలో ఆజ్ఞాపాలన తప్పించి మరెలాంటి మినహాయింపులు వుండవు. ఇబ్బందులు ఏమీ చెప్పుకునే అవకాశమే లేదు. సద్గురువు సేవలో ఆయన శిష్యులు వారి తల, మొండెం ప్రక్కన పెట్టాల్సిందే!!

దీన్నే ఇంగ్లీషులో Headless and Footlessఅన్నారు.

మెహెర్‌బాబా కూడా తన శిష్యుల్ని "తాను చెప్పింది మాత్రమే చెయ్యండి!" అని పలుమార్లు హెచ్చరించారు. 'బాబా చెప్పింది చెయ్యడం' అంటే వినడానికి చాలా సులువుగానే వుంటుంది. ఆధ్యాత్మికంగా పరిశీలిస్తే, గురు – శిష్యుల విషయంలో విధేయత ఆచరణాత్మకంగా చాలా కష్టమైన విషయం.

ఆధ్యాత్మిక పథంలో పయనించే సాధకులు 'నేను' అనే అహం నాశనం కోసం దృష్టిసారిస్తారు. గురువు గారు కూడా తన శిష్యుడికి 'విధేయత' అనే మర్మంతో అతని ఆధ్యాత్మిక ప్రగతికి దోహద పడతారు.

మెహెర్‌బాబా 'నవజీవన' కార్యక్రమంలో వున్న రోజుల్లో జరిగింది ఈ సంఘటన. నవజీవనంలో ఎవరూ తన సహనాన్ని కోల్పోయి కోపాన్ని తెచ్చుకోరాదు. ఐతే ఓరోజు మెహెర్‌బాబానే తన సహనాన్ని కోల్పోతారు.

ఇది నవజీవన నియమాలకు వ్యతిరేకంగా జరిగింది గాన,

బాబా తన శిష్యులను ఒక్కొకరిగా ముందుకు వచ్చి తన చెంపపై గట్టిగా కొట్టమన్నారు.
ఇది నవజీవనంలో జరిగిన తప్పిదానికిది శిక్షగా బాబా పేర్కొన్నారు.
బాబావారి ఆజ్ఞను విధేయతతో పాటించక తప్పలేదు ఆయన శిష్యులకు.
బాబావారి శిష్యులు ఒక్కొక్కరే ముందుకు వచ్చి బాబా ఆజ్ఞను శిరసావహించారు.
డా॥ ఘనీ వంతు వచ్చింది. చాలా తీవ్రంగా కొట్టేందుకు వచ్చినవాడిలా కనిపించినా
డా॥ఘనీ చాలా నెమ్మదిగా సుతారంగా బాబా చెంపపై కొట్టాడు.
నా బలమంతా కూడగట్టుకుని ఒక గట్టి దెబ్బ కొడదామని అనుకున్నాను,
కానీ నీవు నా చిన్ననాటి స్నేహితుడవన్న సంగతి గుర్తుకొచ్చిందని ఘనీ అన్నాడు.
నవజీవన నియమాలతో ఎన్నో కష్టాలు అనుభవిస్తున్న నేను గట్టిగా కొట్టాలనే
ముందుగా అనుకున్నమాట నిజమే!! కానీ అలా చేయలేకపోయానని బాబాతో,
ఆయన మండలివారితో అనగానే అందరూ ఘొల్లున నవ్వుకున్నారు.

# ఘనీ ప్రసంగం

పూనేలోని కాస్బాపేటలో ఒక హిందూ దేవాలయంలో అవతార్ మెహెర్‌బాబా
గురించి ప్రసంగించమని స్థానిక ఆలయ పెద్దలు ఆహ్వానించారు.
డా॥ ఘనీ ముస్లిం కదా!
ఈ విషయాన్నే ఘనీ ఆలయ పెద్దలతో ప్రస్తావించాడు.
తాను పుట్టుకతో ముస్లింనని ఘనీ పేర్కొన్నాడు.
ఐనప్పటికీ ఎటువంటి అభ్యంతరాలు లేవని ఆలయ పెద్దలు చెప్పాక,
అవతారుడి గురించి అనర్గళంగా ప్రసంగించి అందరి ప్రశంశలు అందుకున్నాడు.
అంతేకాదు, డా॥ ఘనీ చైన్ స్మోకర్‌గా ప్రతీతి.
సిగరెట్లు చాలా ఎక్కువగా త్రాగేవాడాయన.
ఐతే, ఈ సమయంలో మాత్రం ఘనీ ఆలయ మర్యాదల ప్రకారం నడుచుకున్నాడని
బాబా ప్రేమికులు పేర్కొన్నారు.

# గణపతి

సకల దేవతాగణములకు అధిపతి గణపతి. జ్ఞానస్వరూపుడిగా గణపతిని
హిందువులందరూ ఆరాధిస్తారు. బాబా ఎప్పుడూ డా॥ ఘనీని గణపతని
సంభోదించేవారు. అపార జ్ఞాన సంపన్నుడని, ఎంతో తెలివైనవాడు ఘనీ అని
బాబా ఆయన్ని అభినందించేవారు.
అవతారుని ఆధ్యాత్మిక ఉన్నతికి సంబంధించి ప్రసంగించేటప్పుడు డా॥ ఘనీ ఎటువంటి

పుస్తకాలు చూడకుండా అనర్గళంగా ఆయా పుస్తకాలలోని అంశాలను ఉటంకించేవాడు. మేమెప్పుడైనా ఫలానా పుస్తకాలు చూసి చదవి చెప్పమన్నా,
ఆయా పుస్తకాలలోని విషయాలనే చెబుతున్నానని ఘనీ భరోసా ఇచ్చేవాడని ప్రతాప్ ఆహిర్ (పూనే) పేర్కొన్నారు. 1950వ దశకంలో పూనేలోని బాబా ప్రేమికుల్ని ముఖ్యంగా యువతనందర్నీ డా॥ ఘనీ గ్రూపుకు చెందినవారనేవారు.
ఘనీకి కూడా పూనే సెంటర్ యవ ప్రేమికులంటే వల్లమాలిన ప్రేమ, ఆప్యాయత ఉండేది. మెహెర్‌బాబా ఎదుట కూడా పూనే యువత గురించి ఘనీ అనేక సార్లు ప్రస్తావించి మమ్ముల్ని ప్రశంశించేవారని ప్రతాప్ ఆహిర్ పేర్కొన్నారు.
మేము ఆ విధంగా మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహితులం
కాగలిగాం అని ప్రతాప్ అంటారు.

# చివరి రోజుల్లో

డా॥ ఘనీ స్ఫురద్రూపి కాదు. పొట్టిగా వుండేవాడు. ఆకర్షణీయంగా ఉండేవాడు. చివరి క్షణం వరకూ యువకునిలాగా చాలా చురుకుగా ఉన్నాడు.
గొప్ప మేధావి. ఎల్లప్పుడూ కోటు సూటులో గంభీరంగా ఉండే డా॥ ఘనీ ఏదైనా కార్యక్రమానికి ఆలస్యంగా రావద్దు. అలాగని ముందుగాను వెళ్ళాల్సిన పనిలేదు. ఠంచనుగా నిర్ణీత సమయానికి హాజరుకావాలని చెప్పేవాడు.
ఆ రోజు 1951 ఆగష్టు 20.
పూనేలోని ఆంగ్లో ఉర్దూ స్కూల్లో బాబా కార్యక్రమంలో ఆయన ప్రసంగించాల్సి ఉంది. చాలాదూరం నుండి తన సైకిల్ త్రొక్కుకుంటూవచ్చి సమావేశానికి హాజరయ్యారు. ఆ కార్యక్రమం కొనసాగుతుండగానే తీవ్ర గుండెపోటుతో వేదికపై కూర్చొన్న డా॥ ఘనీ కొద్దిక్షణాల్లోనే ఓ ప్రక్కకు ఒరిగిపోయాడు.
ఆ రోజు సాయంత్రం ఆకాశంలో ఓ పెద్ద మెరుపు ప్రకాశించడం మేం చూశాం. ఒక పెద్ద విమానానికి జరిగిన ఘోర ప్రమాదం వల్ల ప్రకాశవంతమైన మెరుపు తీగలు ఆకాశంలో మెరిశాయి. ఆనంతరం ఆయన భౌతిక దేహాన్ని స్వగ్రామం లోనావాలాకు తీసుకెళ్ళాం. అనేకమంది పెద్దలు ఆ అంతిమయాత్రలో పాల్గొన్నారని ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు ప్రతాప్ ఆహిర్.

# అవతారుని సంతాపం

డా॥ ఘనీ మరణం వ్యక్తిగతంగా తనకెంతో బాధాకరమైందని మెహెర్‌బాబా అన్నారు. ఘనీ మరణం తనకు తీరని లోటు అని బాబా పేర్కొన్నారు.

ముఖ్యంగా నవజీవన సమయం ముగియనున్న సందర్భంలో ఘనీ లేకపోవడం చాలా బాధాకరమన్నారు బాబా. తనకు ఘనీతో ఒక ప్రత్యేక సంబంధం వుందన్నారు బాబా. డా॥ ఘనీ గొప్ప మేధావి అని ప్రశంశించారు. నాకు చిన్ననాటి మిత్రుడు. అతని గురించి తనకు బాగా తెలుసని బాబా అన్నారు. ఘనీ గొప్ప సాహసి, నిజాయితీ గల మృధుస్వభావి అని కొనియాడారు. ఒక స్నేహితుడిగా, నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఒక ప్రధాన వ్యక్తిగా ఘనీ లేని లోటును ఎవరూ తీర్చలేనిదన్నారు బాబా.

**(ఇంతటితో ఈ శీర్షిక ముగిసింది)**

# ధర్మశాల 8వ వార్షికోత్సవం



మెహెర్‌స్థాన్ ధర్మశాల, కొవ్వూరు 8వ వార్షికోత్సవం జూలై 27, 28 లలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కోడూరి ప్రసాద్, అవతారుని సప్తవర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. జూలై 28న నగర పురవీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. మెహెరాబాద్ నుండి, అలాగే ఉత్తరాది బాబా సెంటర్‌ల నుండి పలువురు బాబా ప్రేమికులు విచ్చేశారు. అవతారుని సందేశాలపై డా॥ దిగంబర్ గాడేకర్, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ కె.కె. శ్రీవాత్సవ తదితరులు ప్రసంగించారు.

**బాబా నామం** అవతారుని నామజపం నిరంతరం స్మరించడంలో ఎంతో మహత్తు ఉంటుందన్న బాబా సందేశాన్ని వక్తలు వివరించారు. మెహెర్‌బాబా స్వయంగా అవతారుని నామస్మరణలో ఎంతో ప్రాధాన్యత ఉందని వివరించారు.

బ్లూ బస్ ప్రయాణంలో ఒక దఫా డ్రైవర్ సీటులో వున్న ఏరుచ్ సడెన్‌గా బ్రేకు వేశాడు. బస్సులో ప్రయాణిస్తున్న వారందరూ తుళ్ళిపడ్డారు. భయభ్రాంతులయ్యారు. బస్సు పైభాగాన వుంచిన లగేజి కూడా చెల్లాచెదరైంది.
ప్రయాణీకుల ప్రాణాలు అరచేతిన పెట్టుకున్నారనాలి.
ఐతే, ఆ సమయంలో ప్రయాణిస్తున్నవార్ని ఉద్దేశించి మీ మనస్సులో ఎవరు ఏమనుకున్నారని బాబా అడిగారు.
కొందరు తమ లగేజి గురించి మరికొందరు బస్సుకు జరిగిన ప్రమాదం గురించి, ఇలా తలా ఒక సమాధానం చెప్పారు.
బాబా చిరునవ్వులు నవ్వుతూ,
ఆ సమయంలో కూడా నా నామం తలుచుకోండన్నారు.
దిగంబర్ గాడేకర్ తండ్రి శ్రీ రామచంద్ర గాడేకర్ అనారోగ్యంతో వున్నాడు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తుది ఘడియలవి. రాత్రిళ్ళు నిద్ర పట్టడం లేదు. వైద్యులు నిద్రపట్టడానికి మందులు రాసిచ్చారు.
కానీ రామచంద్ర గాడేకర్ ఆ మందులు తనకొద్దని వారించాడు. ఎందుకంటే ఆ నిద్రమాత్రల మత్తులో తాను మెహెరుడి నామం తలచుకోవడం మరచిపోతానని కాబట్టి తనకు ఆ మాత్రలు వద్దని బాధను భరించాడని దిగంబర్ గాడేకర్ అన్నారు.
బి. రామక్రిష్ణయ్య కార్యక్రమాలను నిర్వహించారు.
శ్రీ వై.యస్. రావు, శ్రీ కె.హెచ్.కె. ప్రసాదరావు దంపతులు తదితరులు హాజరయ్యారు.

# శ్రీ మెహెర్ మెహమ్మద్

తాడేపల్లిగూడెం బాబా ప్రేమికులు శ్రీ బాలగోపాల భాస్కరరాజు గారి పెద్ద కుమారుడు శ్రీ మెహెర్ మెహమ్మద్ 15.07.2013న హైదరాబాద్‌లో భౌతిక దేహ విముక్తులయ్యారు. వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బాలగోపాల మెహెర్ ఈసా ఆధ్వర్యంలో 25.07.2013 గురువారము తాడేపల్లిగూడెంలో బాబా సహవాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు వారి బంధువులు మరియు స్థానిక బాబా ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పుస్తక సమీక్ష

అవతార్ మెహెర్‌బాబాకు సంబంధించి విడుదలైన క్రొత్త పుస్తకాలు, సి.డిలను తగిన పుస్తక సమీక్ష నిమిత్తం ఎడిటర్, మెహెర్‌బాబా మాస పత్రిక, హైదరాబాద్, చిరునామాకు ప్రతినెలా 5వ తేదీలోగా అందునట్లు పంపవల్సింది.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము. మరియు బాబా కొంగును చిట్టచివరి వరకు దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యత్వం

**2013 జూలై – ఆగష్టు నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఆగష్టు | జి. పద్మనాభరెడ్డి, అద్దంకి | రూ. 100.00 |
| 2. | ఆగష్టు | కె. శ్రీనివాసరావు, పార్వతీపురం | రూ. 1000.00 |
| 3. | ఆగష్టు | అద్దంకి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు | రూ. 1000.00 |
| 4. | ఆగష్టు | కె. రామచందర్, రామాయంపేట్, మెదక్ | రూ. 1000.00 |
| 5. | ఆగష్టు | క్రిష్ణ శిల్క్ ప్యాలెస్, నరసన్నపేట, శ్రీకాకుళం | రూ. 500.00 |
| 6. | ఆగష్టు | ఎన్. లక్ష్మీ శ్రీనివాసరావు, మెదక్ | రూ. 500.00 |
| 7. | ఆగష్టు | యద్దనపూడి కేశవరావు, హైదరాబాద్ | రూ. 1000.00 |
| 8. | ఆగష్టు | టి. జగన్నాధరావు, విశాఖపట్నం | రూ. 500.00 |
| 9. | ఆగష్టు | డి. శ్రీనివాసరావు, నల్గొండ | రూ. 500.00 |
| | | **మొత్తం** | **రూ. 6600.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/– పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500087. ఫోన్:99595–53218, email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**